ప్రజాశక్తి

ఆదివారం 9 జులై 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

చేజారిపోతున్న గిరిజన భూములు

డి పట్టా భూముల్లో కొండపైకి వేస్తున్న రహదారి

- భయపడి గ్రానైట్ లీజుదారుకు ఆదివాసీలు అమ్మకం
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు
- రూ.20 లక్షల భూమిని రూ.8 లక్షలకే విక్రయం

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి, కొత్తకోట విలేకరి

అధికారుల తీరుతో కొమిరి గ్రామానికి చెందిన గిరిజనుల భూములు చేజారిపోతున్నాయి. ఓ గ్రానైట్ లీజుదారునికి భయపడి అక్కడి ఆదివాసీలు భూములు అమ్ముకుంటున్నారు. ఎకరా రూ.20 లక్షలు ధర పలికే భూమిని రూ.8 లక్షలకే అమ్ముకుంటున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవొచ్చు. వివరాల్లోకి వెళితే..

'ఇది డి ఫారం పట్టా భూమి, అమ్ముట, కొనుట నిషేధం' అని రావికమతం మండలం కొమిరికి చెందిన గిరిజన మహిళ సింగారపు రాజులమ్మ (భర్త చిన్నయ్య) పేరిట మంజూరు చేసిన 1.82 ఎకరాల డి పట్టా భూమికి ఇచ్చిన పట్టాదారు పాస్‌పుస్తకంపై వుంది. ఆమెకు వి.మాడుగుల మండలం ఉరలోవ రెవెన్యూ, సర్వే నెంబర్ 53/1, పట్టా నెంబర్ 214లో 2012-13లో మెట్ట భూమిపై ప్రభుత్వం డి.పట్టా ఇచ్చింది. డి పట్టా ఇచ్చిన 30 ఏళ్లకు ముందు నుంచీ రాజులమ్మ కుటుంబ సభ్యుల అనుభవంలో ఈ భూమి వుంది. పట్టాలిచ్చే నాటికి జీడిమామిడి తోట నుంచి ఏడాదికి ఎకరంపై దాదాపు 70 వేల వరకు ఫలసాయం పొందుతున్నారు. సోలాం వరలక్ష్మి పేరిట 1.90 ఎకరాలకు ప్రభుత్వం డి పట్టా ఇచ్చింది. ఇలా కొమిరిలో 17 గిరిజన కుటుంబాలకు సుమారు 30 ఎకరాల్లో పట్టాలు లభించాయి. పట్టా భూములకు ఆనుకొని జీడితోటలకు పైనవున్న కొండపై సర్వే నెంబర్ ఒకటిలో ఎం.సుబ్బారెడ్డికి చెందిన శ్రీ సాయిలక్ష్మి నరసింహ గ్రానైట్స్ పేరిట 2019లో 45 ఎకరాల కలర్ గ్రానైట్ తవ్వకాలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. దీంతో గిరిజన కుటుంబాలకు అంతవరకూలేని కొత్త సమస్య ముందుకొచ్చింది. 30 ఏళ్లకుపైగా సాగుచేస్తున్న భూమి తమది కాదని చెబుతున్న గ్రానైట్ లీజుదారులకు రెవెన్యూ అధికారులు తోడవడంతో గిరిజన కుటుంబాల్లో భయం ఏర్పడింది. ఆ భయాన్ని అధికార పార్టీ స్థానిక నాయకులు సొమ్ము చేసుకుంటున్నారు. పెద్ద మనుషులు (మధ్యవర్తులు)గా వ్యవహరించి ఎకరా 20 లక్షల వరకు ధర పలుకుతున్న భూమిని ఎనిమిది లక్షల రూపాయలకు దగ్గరుండి అమ్మిస్తున్నారు.

భూములను కాజేసే పథకం ఇలా..

గ్రానైట్ కొండకు ఆనుకొనివున్న గిరిజనుల భూములను తమ చేతిలోకి తీసుకోవాలని లీజుదారు పథకం వేశాడు. తవ్విన గ్రానైట్ నిల్వచేసుకొని, రవాణా చేసేందుకు గిరిజనుల డి పట్టా భూములు అవసరమని గుర్తించాడు. 30 ఏళ్లకుపైగా సాగులోవుండి, పట్టాలు పొందిన గిరిజనులను భూమి నుంచి బయటకు పంపడం సాధ్యంకాలేదు. అందుకని రెవెన్యూ అధికారులతో కలిసి లీజుదారు కొత్త పథకం పన్నారు. ఇంతవరకు మిగతా 2లో..

దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కెఎస్.చలం

ప్రజా పోరాటాలతోనే ఉక్కు పరిరక్షణ

- ద్రవిడ యూనివర్సిటీ మాజీ విసి కెఎస్.చలం
- ముగిసిన సిపిఎం ఉత్తరాంధ్ర జిల్లాల కార్యదర్శుల స్టీల్‌ప్లాంట్ రక్షణ దీక్ష

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం) : ప్రజా పోరాటాలను ఉధృతం చేయడం ద్వారానే వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోగలమని, అందుకు అందరూ సిద్ధం కావాలని ద్రవిడ యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ కెఎస్.చలం పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కు రక్షణ కోసం సిపిఎం ఉత్తరాంధ్ర జిల్లాల కార్యదర్శులు శుక్రవారం తలపెట్టిన 24 గంటల దీక్ష శనివారం ఉదయం 10 గంటలతో ముగిసింది. ఈ సందర్భంగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్దగల దీక్షా స్థలి వద్ద ముగింపుసభ ఏర్పాటు చేశారు. తొలుత దీక్ష చేపట్టిన వారికి కెఎస్.చలం నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపచేశారు. ఈ ఉక్కు దీక్షకు ఎఐటియుసి, టిఎన్‌టియుసి, సిఎఫ్‌టియుఐ, ఐఎన్‌టియుసి, హెచ్ఎంఎస్, ఎంసిపిఐ నాయకులు గోవింద్, కృష్ణ, శ్రీనివాసరావు, డి.అప్పారావు, పట్నాయక్, ప్రజా సంఘాల నాయకులు పి.మణి, ఎం.సుబ్బారావు, పి.రాజ్‌కుమార్, జి.అప్పలరాజు, ఎ.సింహాచలం, క్రాంతినగర్ గ్రామ అధ్యక్షులు కె.పరదేశి నాయుడు, పీపుల్‌ఫర్ ఇండియా నాయకులు బిఎల్.నారాయణ, ప్రజాశక్తి జనరల్ మేనేజర్ ఎం.వెంకటేశ్వరరావు, శీలానగర్ గ్రామ సంఘం నాయకులు, పలు ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు మద్దతు తెలిపారు. దీక్ష సభకు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్ అధ్యక్షత వహించగా డాక్టర్ బి.గంగారావు, బి.పద్మ, బి.జగన్, బి.రమణి, పి.పైడిరాజు, కృష్ణారావు, కె.రమాప్రభ, డి.అప్పలరాజు, ఎస్.జ్యోతీశ్వరరావు, యు.రామస్వామి, టివి.కృష్ణంరాజు, జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

(ప్రధాన వార్త మెయిన్‌లో..)

ఘనంగా సత్యభామ యువ నృత్యోత్సవం ప్రారంభం

వార్త 2లో..

ఒపిఎస్ కోసం ఉద్యోగుల ధర్నా

వార్త 2లో..

అధికారం కోసమే బిజెపి కుయుక్తులు

వార్త 2లో..

సిఐ స్వర్ణలతపై నాన్ బెయిలబుల్ సెక్షన్లు

- ఈ నెల 21 వరకూ రిమాండ్
- 2 వేల నోట్ల మార్పిడి కేసులో వెలుగులోకి కీలక విషయాలు

స్వర్ణలత (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : 2 వేల నోట్ల మార్పిడి కేసులో ప్రధాన నిందితురాలుగా ఉన్న ఎఆర్ సిఐ స్వర్ణలత విషయంలో కేసు విచారణ సాగుతున్న కొద్దీ విస్మయంగొలిపే విషయాలు బయట కొస్తున్నాయి. తాజాగా ఆమెపై నాన్ బెయిలబుల్ సెక్షన్లు నమోదయ్యాయి. ఈ నెల 21 వరకూ కోర్టు రిమాండ్ విధించింది. స్వర్ణలత ఆంధ్రా పోలీస్ ఆఫీసర్ల సంఘానికి ఉపాధ్యక్షురాలిగా కూడా ఉంటూ కొందరు పొలిటీషియన్లతో సంబంధాలు కొనసాగి స్తున్నారు. తాజాగా కొందరిని బెదిరించి అక్రమ వసూళ్లకు పాల్పడ్డారామె. ఆమె ఫాలో అయిన విధానం కూడా చాలా సినిమాటిక్‌గా ఉంది. 2 వేల నోట్ల మార్పిడికి ఆర్‌బిఐ అవకాశం ఇచ్చాక దాన్ని కూడా ఓ ఆదాయ వనరుగా ఆమె మార్చుకున్నారు. ఓ వ్యక్తిని బెదిరించి ఇటీవల అక్షరాలా రూ.12 లక్షలను ఆమె సహా నలుగురు ఎలా కొట్టేసారో అందరికీ తెలిసిందే. విచారణలో ఇదంతా బయటపడటంతో ఆమెపై కేసులు నమోదయ్యాయి. కోర్టులో ఆమెను హాజరు పరచగా న్యాయస్థానం ఆమెతో పాటు ఆమెకు సహకరించిన నలుగురు వ్యక్తులకు ఈ నెల 21 వరకు రిమాండ్ విధించింది. ఇదిలా ఉంటే స్వర్ణలతపై గతంలోనూ అనేక ఆరోపణలు వచ్చాయి. యూనిఫామ్‌లో వెళ్లి సివిల్ కేసుల సెటిల్‌మెంట్లు, బెదిరింపులకు పాల్పడినట్లు అభియోగాలు మిగతా 2లో..

రుషికొండ బీచ్‌కు

ప్రవేశ రుసుము రద్దు చేయాలి

- సిపిఎం ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి.గంగారావు

ప్రజాశక్తి - కలెక్టరేట్, ఎంవిపి.కాలనీ : రుషికొండ బీచ్‌లోకి వెళ్లే వారికి రూ.20 ప్రవేశ రుసుము విధించడాన్ని జివిఎంసి 78వ వార్డు కార్పొరేటర్, సిపిఎం ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి.గంగారావు ఒక ప్రకటనలో శనివారం తీవ్రంగా వ్యతిరేకించారు. తక్షణం ఈ ప్రజా వ్యతిరేక చర్యను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రుషికొండ బీచ్‌లో పార్కింగ్ చేసే ద్విచక్ర వాహనానికి రూ.10, కార్లకు రూ.30, బస్సులకు రూ.50 వసూలు చేస్తున్నారన్నారు. మరోవైపు ఎంవిపిలో వున్న హెల్త్ ఎరీనాకు కూడా విఎంఆర్‌డిఎ ప్రవేశ రుసుం పెట్టిందని తెలిపారు. అలాగే జివిఎంసి ఇటీవల ఎంవిపిలో రూ.25 కోట్లతో నిర్మించిన ఇండోర్ స్పోర్ట్స్ ఎరీనాను ప్రైవేటుపరం చేశారని అన్నారు. ముడసర్లోవ పార్కును, 280 ఎకరాల భూమిని కూడా తమ అనుయాయులకు పిపిపి పేర వైసిపి ప్రభుత్వం కట్టబెట్టిందని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏకంగా విశాఖ పోర్టు ఇండోర్ ఆడిటోరియం, కళావాణి, క్వార్టర్స్‌ను ప్రైవేట్‌పరం చేసిందన్నారు. త్వరలో ఆర్‌కె.బీచ్‌కి కూడా ప్రవేశ రుసుం ఏర్పాటు చేసే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోందన్నారు. ప్రజల ఉమ్మడి ఆస్తులు, పర్యాటక ప్రాంతాలను అధికార వైసిపి ప్రభుత్వం అడ్డగోలుగా బడా రాజకీయ కాంట్రాక్టర్లకు అప్పనంగా ధారాదత్తం చేస్తోందని మిగతా 2లో..

CLEAR VIEW
DIAGNOSTICS
Clarity Assured

MRI
- Open MRI With Permanent Magnets
- First time in Vizag with Fearless Technology
- Procedure with Utmost Comfort

CBCT
- Best Resolution with least Radiation
- AI technology
- Only Machine which generates the image with 75% low radiation
- 2D/3D - OPG/CBCT with one exposure

USG
- With 4D Technology
- Image of the baby can be seen like photograph
- Ultrasonography
- Colour Doppler
- Sono Mammo
- 2D Echo

MAMMOGRAPHY
- Advanced to Mammography, Thermolytix with FLIR Camera
- No - Touch
- No - Pain
- No - Radiation
- AI Technology with Utmost Comfort
- Detects cancer before on set of disease.

EECP
- Best in Class Technology
- First time in Vizag
- Assured results with best Technology

Beside Green Apple Hotel, Old Gajuwaka Jn., 60 Feet Road, Visakhapatnam-26. Cell : 7396 777 108, 8374 77 1108

మొదటి పేజీ తరువాయి..

చేజారిపోతున్న గిరిజన భూములు

సాగుచేస్తున్న భూమి మీదికాదని, ప్రభుత్వం మంజూరు చేసిన భూమి మరోచోట వుందని గిరిజనులకు చెప్పడం ఆరంభించారు. ఇది నిజమని నమ్మిన గిరిజనులు తమకు వేరోచోటైనా భూమి అప్పగించాలని కోరారు. వాస్తవానికి గిరిజనులకు సాగుచేసిన భూమిపై ప్రభుత్వం పట్టాలు మంజూరుచేయడంతో రెవెన్యూ అధికారులు ఇక్కడ నుంచి వెళ్లగొట్టి వేరేచోట భూమి చూపించే సాహసం చేయలేకపోయారు. మరో మార్గంలేక అక్కడ నుంచి భూమి వదిలి వెళ్లాలని గిరిజనులను లీజుదారు భయపెట్టడం ప్రారంభించారు. లీజుదారుకు రెవెన్యూ అధికారులు సహకరించడంతో చేసేదిలేక ఇచ్చిన డబ్బులకు అమ్ముకోవడానికి గిరిజనులు సిద్ధపడ్డారు. 30 ఏళ్లకు పైబడి భూమిని అంటిపెట్టుకొని సాగుచేసిన రాజులమ్మ తమ భూమిపోతుందని భయపడి ప్రభుత్వమిచ్చిన పట్టా భూమిని ఎకరా ఎనిమిది లక్షల రూపాయలకు అమ్ముకుంది. కొండకింద తన కూతురు తోకల రాజులమ్మ సాగులోనున్న మూడెకరాల పల్లపు భూమిలో ఎనిమిది లక్షల రూపాయలు చొప్పున ఎకరన్నర భూమి అమ్ముకున్నట్లు రాజులమ్మ 'ప్రజాశక్తి' వద్ద వాపోయింది. గిరిజనుల నుంచి డి పట్టా భూములు ఆరెకరాలు కొని రహదారి వేసుకొని, గ్రానైట్ నిల్వకు భూమిని లీజుదారు చదునుచేయించారు.

పైన గ్రానైట్ తవ్వకాలు జరిగితే కొండకింద భూముల్లోని జీడితోటలు, పల్లపు భూమి పంటలు పాడవుతాయని గిరిజనులు చెబుతున్నారు. పంట పొలాలపైకి దుమ్మువస్తే దిగుబడులు రావని వరలక్ష్మి భర్త రాజు అన్నాడు. గిరిజన రైతుల అంగీకారంతో భూములు కొన్నట్లు గ్రానైట్ ప్రతినిధులు చెబుతున్నారు. గిరిజనులను భయపెట్టి లీజుదారు కొనుగోలు చేస్తున్న భూములకు సంబంధించి రెవెన్యూ అధికారులు మాత్రం స్పందించడంలేదు. హక్కుదారులైన గిరిజనులను భూమి నుంచి వెళ్లగొట్టేందుకు రెవెన్యూ అధికారులు, పోలీసులు, లీజుదారుడు ఒక్కటయ్యారని, గిరిజనులకు హక్కులు కల్పించాల్సిందిపోయి, పట్టాదారు పాస్ పుస్తకాలు ఇక్కడవి కాదని చెప్పడం అన్యాయమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.గోవిందరావు అన్నారు.

సిఐ స్వర్ణలతపై నాన్ బెయిలబుల్ సెక్షన్లు

ఉన్నాయి. వ్యవహారం స్టేషన్ దాకా రాకుండానే అనేక కేసులు క్లోజ్ చేసినట్లు విమర్శలు ఉన్నాయి. అనేక మంది సిఐలు కూడా ఆమెను సెటిల్మెంట్లకు వినియోగించినట్లు ఆరోపణలు ఉన్నాయి.

స్వర్ణలతను ఎ1 ముద్దాయిగా చేర్చాలి

కలెక్టరేట్ : నోట్లు మార్పిడి వ్యవహారంలో కీలకంగా వ్యవహరించి రూ.15 లక్షలను దోచుకున్న సిఐ స్వర్ణలతను ఈ కేసులో అరెస్టు చేసినప్పటికీ ఆమెను ఎ 4గా పేర్కొనడం సరికాదని, ఎ1గానే ఎఫ్ఐఆర్‌లో పేర్కొనాలని తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. స్వర్ణలత పోలీసు అధికారిగా ఉన్నప్పటికీ అధికార వైసిపి కార్యకర్తగా పనిచేశారని ఆరోపించారు. సమావేశంలో తెలుగు మహిళ జిల్లా కార్యదర్శి గనగళ్ల సత్యవతి, నాయకులు లక్ష్మి, లావణ్య పాల్గొన్నారు.

ప్రవేశ రుసుము రద్దు చేయాలి

విమర్శించారు. ఈ దుర్మార్గ చర్యలను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు.

గంటా ఆగ్రహం

బీచ్‌ల వద్ద పార్కింగ్ ఫీజులు, ఎంట్రీ ఫీజులు విధించడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని టిడిపి మాజీ మంత్రి, ఉత్తర ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఓ ప్రకటనలో మండిపడ్డారు. వెంటనే పునారాలోచన చేసి, నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని కోరారు.

వ్యాపారీకరణ తగదు : వార్వా

రుషికొండ బీచ్‌లో ప్రవేశానికి రుసుము రూ.20 వసూలు చెయ్యాలనే నిర్ణయాన్ని వార్వా, నివాస్ ప్రధాన కార్యదర్శులు బిబి.గణేష్, పిట్టా నారాయణమూర్తి ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. విశాఖపట్నంలోని బీచ్‌లను వ్యాపారీకరణ చెయ్యొద్దని జివిఎంసిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఘనంగా సత్యభామ యువ నృత్యోత్సవం ప్రారంభం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ 'సత్యభామ యువ నృత్యోత్సవం' పేరిట నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ కళాభారతి వేదికగా అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న రెండు రోజుల తొమ్మిదో అఖిల భారత నృత్యోత్సవాలు శనివారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. ద డ్యాన్స్ ఇండియా సంపాదకులు బత్తిన రంగ విక్రమ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలను గౌరవ అతిథులు ఆదాయ పన్నుల శాఖ కమిషనర్ సూడగాని రవిశంకర్ నారాయణ్, జాయింట్ కమిషనర్ మహ్మద్ అలీ, అదనపు కమిషనర్ శంకర్ పాండే, ఎస్ఆర్‌కె ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ సిఎండి ఎంఎస్ఎన్.రాజు, రైటర్స్ అకాడమీ చైర్మన్ వీవీ.రమణమూర్తి, కూచిపూడి-సిద్ధేంద్రయోగి కళాపీఠం ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి, అంతర్జాతీయ నృత్యోత్సవ నిర్వహణ నిపుణులు సాయి వెంకటేష్ (కర్ణాటక), జగబంధు జెనా (ఒడిశా) జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కూచిపూడి అగ్రహారానికి చెందిన యక్షగాన ప్రవీణుడు వేదాంతం వాగ్దేవి ప్రసాద్‌కు అతిథులు 'వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి యువపురస్కారం' ప్రదానం చేశారు. యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ (దుబాయి)కి చెందిన తెన్నేటి శ్రావణికి పద్మశ్రీ డాక్టర్ కె.శోభానాయుడు యువ పురస్కార ప్రదానం జరిింది. ఎప్పటిలాగే ఏటా ప్రకటించే సత్యభామ బెస్ట్ టీచర్ అవార్డు-2023 అరుణా పరమేష్‌కు దక్కింది. ఈ కార్యక్రమంలో తొలి ప్రదర్శనాంశంగా నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ప్రిన్సిపాల్ 'నాట్యశ్రీ' కేవీ.లక్ష్మి శిష్య బృందం ఇచ్చిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. అనంతరం తెలంగాణకు చెందిన శరణ్య ఎస్.కుమార్, ఒడిశాకు చెందిన అనన్య జుగాడే, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన డాక్టర్‌సాయిజ్యోతిల నృత్య ప్రదర్శనలు కట్టిపడేశాయి.

'ఉక్కు'పై రాజకీయ మౌనం !

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ప్రధాన రాజకీయ పార్టీలైన వైసిపి, తెలుగుదేశం, జనసేన రాష్ట్రాభివృద్ధికి కీలకమైన వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌పై గడిచిన కొంత కాలంగా మౌనం దాల్చడంపై నేడు సర్వత్రా చర్చ సాగుతోంది. విశాఖను రాజధానిగా చేసి పాలన చేస్తానని చెప్పిన సిఎం జగన్ మోహన్‌రెడ్డి ఢిల్లీకి ఎన్నిసార్లు ప్రయాణం కట్టినా స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయొద్దన్న ఊసే ఎత్తకపోవడంపైనా అందరూ మాట్లాడుకుంటున్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేసేసినా ఆ పార్టీకి ఏమీ పట్టదా ? విశాఖ రాజధాని కోసమే కావాలా ? పారిశ్రామిక అభివృద్ధికి మూలమైన స్టీల్‌ప్లాంట్ అక్కర్లేదా ? అన్న ప్రశ్నలూ ఎక్కువవుతున్నాయి. మరోపక్క అవకాశం దొరికితే మోడీ భుజం పట్టుకుని గట్టెక్కేందుకు తెలుగుదేశం పార్టీ అదును కోసం ఆరాటపడుతున్న సంగతి తెలిసిందే. ముందునుంచీ కాషాయ పార్టీతో అంటకాగుతున్న జనసేన విషయమూ అందరికీ ఎరుకే.

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఒక ప్రజా సమస్యగా ఉత్తరాంధ్ర ప్రాంతంలో దూసుకొచ్చి కార్మికవర్గానికి గుదిబండగానూ, యావత్ ఈ ప్రాంతానికి సవాలుగానూ మారింది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానం నుంచి ఒక్క అడుగూ వెనక్కి వేయడం లేదు. సుమారు 876 రోజులుగా స్టీల్‌ప్లాంట్ కార్మికులు, అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం సెంటర్‌లోనూ, విశాఖ నగరంలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్దా ఆందోళనలు జరుగుతున్నా ప్రధాన పార్టీలకు తమ సొంత రాజకీయ ప్రయోజనాలే తప్ప ఈ

ప్రాంత కార్మికవర్గ సమస్యలు పట్టడం లేదు. నిరంతరం కాకపోయినా ఒక పెద్ద సందర్భం వచ్చినప్పుడైనా ప్రధాన పార్టీలు కలిసి రాకపోవడానికి వారి 'రాజకీయ వ్యూహం' ఏమిటన్నది చర్చనీయాంశంగా ఉంది.

సిపిఎం ఉత్తరాంధ్ర జిల్లాల కార్యదర్శుల ఉక్కు దీక్షకు విశేష స్పందన

'ఉక్కు మాదే... దానిపై హక్కూ మాదే', ప్రవేటీకరణను సహించబోమని.. బిజెపి కుట్రలు సాగనివ్వేది లేదని స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం ఈ నెల 7న ఉదయం 10 గంటల నుంచి 8వ తేదీ ఉదయం 10 గంటల వరకూ సిపిఎం ఉత్తరాంధ్ర జిల్లాల కార్యదర్శులు చేపట్టిన 24 గంటల దీక్షకు విశేష స్పందన లభించింది. మేధావులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, యువతీ యువకులు, విద్యార్థులంతా 24 గంటల ఈ దీక్షా కార్యక్రమం ద్వారానైనా మోడీకి కనువిప్పు కలగాలంటూ చెప్పుకోవడం కనిపించింది. పూర్తిగా ఈ ప్రాంత ప్రజల సెంటిమెంట్‌తో కూడుకున్న వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో అంగుళం కూడా ప్రైవేట్ వ్యక్తులు సూదిమోపడానికి అవకాశం ఇవ్వకూడదన్న చర్చ ఈ సందర్భంగా వ్యాప్తి చెందిందనడంలో ఎలాంటి సందేహమూ లేదు. అయితే, ప్రధాన రాజకీయ పార్టీలకు ఉక్కు పరిరక్షణ అంశంపై చీమ కుట్టినట్టయినా లేకపోవడం గమనార్హం. ఆ పార్టీల వెనక ఉన్న ప్రజలు, ఇతర తరగతులు సైతం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకూడదన్న కాంక్షను వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ ఈ పార్టీల ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన నేతల్లో చలనం రావడం లేదు. ఓట్లు పోతాయని భయాందోళనలతో అప్పుడప్పుడూ మౌనం వీడుతున్నారు మినహా శాశ్వతంగా మౌనం వీడటం లేదు. ఇప్పటికైనా ప్రజల ఆకాంక్షను గుర్తెరిగి.. తీరుమార్చుకుని నైతికంగా సిద్ధమై స్టీల్‌ప్లాంట్ కార్మికవర్గం వెనకకు ఈ పార్టీలు రావాలన్న డిమాండ్ సర్వత్రా వినిపిస్తోంది.

ఒపిఎస్ కోసం ధర్నా

ధర్నా శిబిరంలో నినాదాలు చేస్తున్న ఉద్యోగులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : సిపిఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎపిసిపిఎస్ఇఎ) రాష్ట్ర అధ్యక్షులు రొంగలి అప్పలరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఉమామహేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎస్ - జిపిఎస్ వద్దని, పాత పెన్షన్ విధానం (ఒపిఎస్) మాత్రమే కావాలని కోరుతూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో సిపిఎస్ ఉద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. దేశంలోని ఆరు రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానం అమలు చేస్తున్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏంటని వారు ప్రశ్నించారు. ధర్నాలో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కోరుకొండ సతీష్, అధ్యక్షులు జి.సూర్యప్రకాష్, కార్యదర్శి గునూరు శ్రీను, మహిళా అధ్యక్షురాలు జి.రమాదేవి, విశాఖ అర్బన్ అధ్యక్షులు బి.దేముడు బాబు, ఉపాధ్యక్షులు ఐ.శ్రీనివాస్, ఎస్.భరత్ కుమార్, అధిక సంఖ్యలో ఉద్యోగస్తులు పాల్గొన్నారు. ఎపిటిఎఫ్ నాయకులు బి.వెంకటపతి రాజు (వేణు), రవి సిద్ధార్థ మద్దతు తెలిపారు.

అధికారం కోసమే బిజెపి కుయుక్తులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో మరోసారి అధికారంలోకి వచ్చేందుకే ఉమ్మడి పౌరస్మృతి అంశాన్ని తాజాగా తెరపైకి తెచ్చిందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, జెవి.సత్యనారాయణమూర్తి విమర్శించారు. శనివారం అల్లిపురంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కర్నాటక ఎన్నికల్లో పరాభవం తరువాత బిజెపి గ్రాఫ్ పడిపోతున్న విషయాన్ని బిజెపి నాయకత్వం గ్రహించి ఎన్‌డిఎ సమావేశం ఏర్పాటు చేసిందన్నారు. ఉక్కిరిబిక్కిరైన దేశం... ఉట్టికెక్కలేనమ్మ స్వర్గానికి ఎగురుతానన్నట్లు మణిపూర్‌లో జరుగుతున్న మారణకాండను ఆపలేని ప్రధాని మోడీ ఉక్రెయిన్, రష్యాల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపుతాననడం విడ్డూరమన్నారు. అబద్ధాలు, కుట్రలతో వచ్చే ఎన్నికల్లో గెలిచేందుకు మోడీ పన్నాగం పన్నుతున్నారని దుయ్యబట్టారు.

IN THE HONOURBLE COURT OF II ADDITIONAL SENIOR CIVIL JUDGE : VISAKHAPATNAM
I.P. No. 23 / 2023

Between:
Battula Srinivas,
S/o. Late Venkata Raju,
Hindu, aged 56 years,
Proprietor, Subhodaya Estate,
D.No. 49-14-11/C, Lalitha Nagar,
Sakshi Office Road,
Visakhapatnam District-530016
. . . Petitioner

And:
K.Nageswara Rao & 31 others
...Respondents

PUBLIC NOTICE

The public is hereby informed that the above petitioner filed the above IP No. 23/2023 petition on the file of the II Additional Senior Civil Judge Court on Dt. 3-5-2023 and the matter stands posted to Dt. 19-07-2023 for hearing. So, the public is hereby informed that any body having any objections in the above matter can raise their objections before the Honourable Court on the above date by appearing in person or through an advocate at 10-30 A.M.

(By Order of the Honourable II Additional Senior Civil Judge, Visakhapatnam)
P.A.NARASIMHAM
Advocate
Anakapalle
Cell: 94400 25466

మహారాజశ్రీ 4వ జూనియర్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వారి కోర్టు, కాకినాడ
O.S. No. 651/2022

Between:
అడబాల సత్యనారాయణ, S/o. సత్తిరాజు, హిందు, వయస్సు 57 సం॥లు, ఎంప్లాయి, R/o. D.No. 2-256, సింహాద్రి నగర్, వలసపాకల, కాకినాడ రూరల్. -వాది

AND

బొంతు రమేష్‌బాబు అండ్ అదర్స్
-ప్రతివాదులు

D-3: లింగాల విజయదుర్గ, W/o. శ్రీనివాసరావు, హిందు, వయస్సు 49 సం॥లు, ప్రాపర్టీస్, R/o. ఫ్లాట్ నెం. 8, 4వ ఫ్లోర్, సరోజిని టవర్స్, స్ట్రీట్ నెం.7, సి.బి.యం.కాంపౌండ్, విశాఖపట్నం.

D-4: కిల్లంశెట్టి సాయి శైలజ, W/o. రవిప్రసాద్, హిందు, వయస్సు 47 సం॥లు, ప్రాపర్టీస్, R/o. ఫ్లాట్ నెం. జి-4, చంద్రతేజ అపార్ట్‌మెంట్స్, స్ట్రీట్ నెం.21, సి.బి.యం.కాంపౌండ్, విశాఖపట్నం.
-3, 4 ప్రతివాదులు

పై నెంబరు దావాలో 3వ మరియు 4వ ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 24-7-2023 సం॥ర తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కె.శ్రీనివాసరావు
బి.శ్రీనివాస్
కాకినాడ, 08-7-2023 అడ్వకేట్స్, కాకినాడ

మహారాజశ్రీ 4వ జూనియర్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వారి కోర్టు, కాకినాడ
I.A. 1107/2022, O.S. 651/2022

Between:
అడబాల సత్యనారాయణ, S/o. సత్తిరాజు, హిందు, వయస్సు 57 సం॥లు, ఎంప్లాయి, R/o. D.No. 2-256, సింహాద్రి నగర్, వలసపాకల, కాకినాడ రూరల్. -పిటిషనర్/వాది

AND

బొంతు రమేష్‌బాబు అండ్ అదర్స్
-రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

R-3: లింగాల విజయదుర్గ, W/o. శ్రీనివాసరావు, హిందు, వయస్సు 49 సం॥లు, ప్రాపర్టీస్, R/o. ఫ్లాట్ నెం. 8, 4వ ఫ్లోర్, సరోజిని టవర్స్, స్ట్రీట్ నెం.7, సి.బి.యం.కాంపౌండ్, విశాఖపట్నం.

R-4: కిల్లంశెట్టి సాయి శైలజ, W/o. రవిప్రసాద్, హిందు, వయస్సు 47 సం॥లు, ప్రాపర్టీస్, R/o. ఫ్లాట్ నెం. జి-4, చంద్రతేజ అపార్ట్‌మెంట్స్, స్ట్రీట్ నెం.21, సి.బి.యం.కాంపౌండ్, విశాఖపట్నం.
-3, 4 రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

పై నెంబరు పిటిషన్‌లో 3వ మరియు 4వ రెస్పాండెంట్స్/ ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 24-7-2023 సం॥ర తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కె.శ్రీనివాసరావు
బి.శ్రీనివాస్
కాకినాడ, 08-7-2023 అడ్వకేట్స్, కాకినాడ

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ప్రజాశక్తి -పిఎం పాలెం : జివిఎంసి ఆరో వార్డు పరిధిలో రూ.4 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు శంకుస్థాపనలు చేశారు. ముందుగా వైఎస్ఆర్ జయంతి సందర్భంగా పి ఎం పాలెం క్రికెట్ స్టేడియం సమీపంలో ఉన్న వైఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైసిపి నాయకులు గాదె రోశిరెడ్డి ఆధ్వర్యాన పూలమాలలు వేసి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం అక్కడి నుంచి బైక్ ర్యాలీగా వెళ్లి పిఎం.పాలెం, ఆర్‌హెచ్.కాలనీలో పార్క్, కొమ్మాది, కె.వన్‌కాలనీలో డ్రెయిన్లు, ప్రహరీ, దేవి మెట్ట వద్ద రహదారి పనులకు, కొమ్మాదిలోఉన్న చెరువు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కొమ్మాది సమీపంలో ఏర్పాటుచేసిన బహిరంగసభలో ముత్తంశెట్టి మాట్లాడుతూ, నవరత్నాలు ద్వారా ఇంటింటికీ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మి, 6వ వార్డు కార్పొరేటర్ ముత్తంశెట్టి లక్ష్మీప్రియాంక, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ముత్తంశెట్టి నందిష్, నగరాల కార్పొరేషన్ చైర్‌పర్సన్ పిళ్లా సుజాత సత్యనారాయణ, 5, 6, 7 వార్డుల వైసిపి అధ్యక్షులు పోతిన హనుమంతరావు, బొట్ట అప్పలరాజు, పోతిన శ్రీనివాస్, పోతిన యల్లాజీ, గాదె రోశిరెడ్డి, పిళ్లా రమణబాబు, గుంటుబోయిన సంజీవ్ యాదవ్, శీయ్యాది కనకరాజు, పోతిన మూర్తిబాబు, పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్లా సూరిబాబు, వంద్రసి రవికుమార్, కొండపల్లి వరలక్ష్మి, కురిటి వెంకట లోహిత్ పాల్గొన్నారు.

శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

నేడు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి -ఆనందపురం : ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జోన్-3 పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఆనందపురం లైన్ నిర్వహణ నిమిత్తం ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బోని రోడ్, ఆనందపురం, లోడగలవానిపాలెం తదితర ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఆనందపురం ఎలక్ట్రికల్ ఎఇ సురేష్ కుమార్ తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ రఘురాం

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ప్రజాశక్తి-ఆనందపురం: మండలంలోని వెల్లంకి గ్రామస్తులకు ట్రాఫిక్ నిబంధనలపై ట్రాఫిక్ ఎస్ఐ రఘురాం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అందరూ విధిగా హెల్మెట్ ధరించాలని, తాగి వాహనం నడపకూడదని, ఒకే వాహనంపై ముగ్గురు వెళ్లకూడదని, సెల్ ఫోన్ మాట్లాడుతూ, డ్రైవింగ్ చెయ్యొద్దని, మైనర్లకు వాహనం ఇవ్వకూడదని, లైసెన్స్ ఉన్న వాళ్లు మాత్రమే వాహనం నడపాలని, యువత స్పీడ్ డ్రైవింగ్ చెయ్యకూడదని వివరించారు. అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వెల్లంకి గ్రామ సర్పంచ్ లక్ష్మణ్, గ్రామస్తులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా బాక్సింగ్ పోటీలు

ప్రజాశక్తి -పిఎం పాలెం : జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ పర్యవేక్షణలో మారుతి బాక్సింగ్ క్లబ్ ఆధ్వర్యంలో 10వ వైఎస్ఆర్ కప్ -2023 జిల్లా స్థాయి సీనియర్స్ మేన్,ఉమెన్ బాక్సింగ్ పోటీలు రెండవ రోజైన శనివారం ఉత్సాహంగా జరిగాయి. యువ బాక్సర్ల పిడు గుద్దులతో చంద్రంపాలెం ఉన్నత పాఠశాల ఆవరణం హోరెత్తింది.

గీతం డిగ్రీ, పీజీ కోర్సుల ప్రవేశాలకు నేడు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-మధురవాడ : గీతమ్ డీమ్డ్ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న డిగ్రీ, పీజీ కోర్సులలో ప్రవేశాలకు ఆదివారం గీతం విశాఖ ప్రాంగణంలో అడ్మిషన్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డిఎస్.రావు తెలిపారు. గీతంలో ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, లా, ఆర్కిటెక్చర్, మెడికల్, పారామెడికల్, ఫార్మసీ, నర్సింగ్, ఫిజియోథెరిపి తదితర వృత్తి విద్యాకోర్సులతో పాటు బిఎస్సీ, బిఎ, బికామ్ వంటి డిగ్రీ కోర్సులకు ఈ అడ్మిషన్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ తత్సమాన కోర్సులు పూర్తి చేసిన వారికి బిఎస్సీ బయోటెక్నాలజీ, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, స్టాటిస్టిక్స్, బిసిఎ, ఫిజియోథెరిపి, బిఫార్మసీతో పాటు బిఎ, ఎల్ఎల్‌బి, బిబిఎ, బిఎలో ఎకనామిక్స్, హిస్టరీ, ఇంగ్లీష్, పొలిటికల్ సైన్స్, సోషియాలజి కోర్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. వీటితో పాటు పారా మెడికల్ కోర్సులైన ఆప్టోమెట్రి, మెడికల్ ల్యాబ్‌టెక్నాలజీ, ఎమర్జెన్సి మెడికల్ టెక్నాలజీ, రీనల్ డయాలసిస్ టెక్నాలజి కోర్సులకు ప్రవేశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. డిగ్రీ తత్సమాన అర్హత గల వారికి ఎమ్మెస్సీ డేటా సైన్స్, బయోటెక్నాలజీ, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, మైక్రోబయాలజీ, కెమిస్ట్రీ కోర్సులను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వీటిలో ప్రవేశం పొందదలచిన వారు ఆదివారం జరిగే ప్రవేశాల కౌన్సెలింగ్‌కు నేరుగా హాజరు కావచ్చని సూచించారు.

మామిడి తోట ధ్వంసంపై ఫిర్యాదు

ప్రజాశక్తి -పద్మనాభం : మామిడి తోటను ధ్వంసం చేసిన నలుగురిపై పోలీసులకు శనివారం ఫిర్యాదు చేసినట్లు మామిడి తోట యజమానులు సత్యనారాయణ, శ్రీనివాసరావు, రమేష్ తెలిపారు. రెడ్డిపల్లి గ్రామానికి చెందిన తమకు తునివలస పంచాయతీలో సుమారు 12 ఎకరాలు మామిడి తోట ఉందని తెలిపారు. తునివలస గ్రామానికి చెందిన కనకల శ్రీను, జి.జగదీష్, మరో ఇద్దరు కలిపి మామిడి తోటకు వేసిన రక్షణ వలయాన్ని తొలగించి జెసిబి సహాయంతో సుమారు 10 మామిడి మొక్కలను తొలగించారని వివరించారు. దీనిని గమనించిన తోటమాలి వద్దాది మహేష్ జెసిబికి అడ్డంగా నిలబడి ఆపినప్పటికీ వచ్చిన నలుగురు అతన్ని కొట్టి, కులం పేరుతో దూషించారని, చంపుతామని బెదిరించారని తెలిపారు. ఈ విషయాన్ని ఫోన్ ద్వారా మహేష్ తమకు వివరించాడని పేర్కొన్నారు. మహేష్ ప్రస్తుతం గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని చెప్పారు. కులం పేరుతో దూషించినందుకు, మామిడి తోటను తొలగించినందుకు రెండు ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ పోలీసులు స్పందించలేదని ఆవేదం వ్యక్తం చేశారు.

అప్పన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు

క్యూ లైన్లలో ఉన్న భక్తులు

ప్రజాశక్తి-సింహాచలం: గిరి ప్రదక్షిణ అనంతరం అప్పన్న దర్శనం చేయకుండా వెళ్లిన భక్తులు శనివారం స్వామి దర్శనానికి తరలి రావడంతో క్యూలైన్లు కిటకిటలాడాయి. కొండ దిగువన, పైనా వాహనాల రద్దీ ఏర్పడింది. స్వామివారి ఉచిత దర్శనానికి సుమారు ఆరు గంటలు పట్టింది. రూ.300, రూ.100 టికెట్లు కొనుగోలు చేసిన భక్తులు సుమారు మూడు నుంచి ఐదు గంటల వరకు దర్శనం కోసం వేచి ఉండాల్సి వచ్చింది. అనంతరం ప్రసాదాల కోసం కూడా గంటల తరబడే వేచి ఉండాల్సి వచ్చింది. భక్తుల రద్దీ దృష్ట్యా గాలిగోపురం లిఫ్ట్ దర్శనాలు తాత్కాలికంగా నిలుపుదల చేశారు. కొండపైన వాహనాల పార్కింగ్ చేసేందుకు స్థలం లేక ఘాట్‌రోడ్డులోనే అడ్డదిడ్డంగా వాహనాలను నిలిపేశారు.

రికార్డు స్థాయిలో ఆదాయం

సింహాచలం: రెండవ శనివారం సెలవు దినం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో వివిధ మార్గాల టికెట్ల ద్వారా అప్పన్నకు శనివారం ఒక్కరోజే రికార్డు స్థాయిలో సుమారు రూ.54 లక్షలు ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. గతంలో ఎన్నడూ సామాన్య రోజుల్లో ఒక్కరోజు ఆదాయం రూ.54 లక్షలు వచ్చిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. దర్శనాల ద్వారానే రూ.33 లక్షల ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

నేరాలు ఘోరాలు

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కశింకోట :మండలంలోని ఉగ్గినపాలెం ఇండియన్ ఆయిల్ బంకు వద్ద జాతీయ రహదారిపై గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం... గుర్తు తెలియని వ్యక్తి శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో ఇండియన్ ఆయిల్ బంకు దగ్గరలో అపస్మారక స్థితిలో పడివున్నాడు. దీనిని గమనించిన స్థానికులు హైవే అంబులెన్స్ వారి సహాయంతో అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్‌కి తరలించారు. ఆసుపత్రి డ్యూటీ డాక్టర్ ఆయన్ను పరీక్షించి సుమారు రాత్రి 12 గంటల సమయంలో చనిపోయినట్లు నిర్ధారించారు. మృతుని వయస్సు 50 నుండి 55 సంవత్సరాలు ఉంటాయి. ఈ విషయంపై ఇన్‌ఛార్జి గ్రామ రెవెన్యూ అధికారి పరవాడ నాయుడు పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. కసింకోట ఎస్సై ఎ.ఆదినారాయణ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కంటి ఆరోగ్యంపై విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి- మధురవాడ : పాఠశాల విద్యార్థులకు కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో శంకర్ ఫౌండేషన్ నేత్ర వైద్యశాల మధురవాడ శాఖ ఆధ్వర్యాన శనివారం మధురవాడ బ్రాంచిలో వివిధ పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక కళాపోటీలు నిర్వహించారు. రంగులు వేయడానికి కళ్లజోడుతో పాటు వచ్చే డమ్మీ ఫ్రేమ్ లెన్స్‌ను విద్యార్థులకు అందించారు. మధురవాడలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ఇన్చార్జ్ ఉషా ఆత్మకూరి ఆధ్వర్యాన నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కళాకృతులను తయారుచేశారు. న్యాయనిర్ణేతలుగా జయ నరసింహ వ్యవహరించారు. శంకర్ ఫౌండేషన్ డాక్టర్ సౌజన్య, డాక్టర్ శ్రావ్య మాట్లాడుతూ, ఆధునిక విద్యార్థులు తమ దైనందిన జీవితంలో కంప్యూటర్‌పై దృష్టి సారించినదున వారి కళ్లు, కంటి ఆరోగ్యాన్ని ఎలా చూసుకోవాలో విద్యార్థులకు వివరించారు. చిత్రలేఖన రూపాలలో ఒకటైన జెంటాంగిల్‌తో ఒత్తిడిని ఎలా తగ్గించుకోవాలో వివరించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్న ఎన్ఎఫ్ఎ సభ్యులు

తర్లువాడలో బీజామృతం తయారీపై శిక్షణ

ప్రజాశక్తి -ఆనందపురం : తర్లువాడ గ్రామంలో డ్వాక్రా మహిళలకు ప్రకృతి వ్యవసాయంలో బీజామృతంతో విత్తన శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం జిల్లా అధికారి చక్రవర్తి ఆధ్వర్యాన డ్వాక్రా సభ్యులకు ప్రకృతి వ్యవసాయంపై పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ బీజామృతంతో విత్తన శుద్ధి చేయడం వల్ల విత్తనాలు మొలక శాతం పెరుగుతుందని, వ్యాధులను 45 రోజులు వరకు రాకుండా చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సీసీ జానకి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎం.ఎ.రామారావు, ఐసిఆర్‌పిఎస్ పాల్గొన్నారు

మజ్జివలసలో గడప గడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం, మజ్జివలస గ్రామంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాజకీయాలకతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పలు సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టి.ఆదిలక్ష్మి, ఎంపిపి వాసురాజు, జడ్‌పిటిసి సభ్యులు గాడు వెంకటప్పుడు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ డి.పెదబాబు, వైస్ ఎంపిపి బోని బంగారునాయుడు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య సిబ్బందికి రక్షణ వస్తువుల పంపిణీ

ప్రజాశక్తి -గాజువాక : డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా 65వ వార్డు వైసిపి కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అధ్యక్షతన గాజువాక బీసీ రోడ్డు, కాకతీయ కూడలిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వార్డులో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు సేఫ్టీ వస్తువులు (రేడియం జాకెట్, గ్లౌజ్, మాస్క్)ను పంపిణీచేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరై వాటిని అందించారు. ఈ కార్యక్రమంలో లోకనాథం, మద్దాల అప్పారావు, పెద్దింటి మంగునాయుడు, నాగిశెట్టి శ్రీనివాస్, ఇరోతి గణేష్, జత్తు లక్ష్మి, రాంబాబు, ఎల్‌వి.రమణ, జన సతీశ్, పెంద్ర రాజు, పుష్ప, వర్మ, పెంటయ్య రెడ్డి, అన్నాజీ, సుందరరావు, ఆర్మీ సతీష్, అర్జున్, దేముడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి- ములగాడ : అపరిచితులను బాలికలు లిఫ్టు అడగకూడదని, వారిచ్చిన తిను బండారాలను తినకూడదని, ఎటువంటి ఆకర్షణలకు లొంగకూడదని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి సూచించారు. బుచ్చిరాజుపాలెంలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో విద్యార్థులకు పోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తల్లితండ్రులు ఇద్దరూ ఉద్యోగస్తులు కావడంతో పిల్లలు ఒంటరిగా ఉండాల్సి రావడం, పాఠశాలకు వివిధ వాహనాల్లో వెళ్లాల్సి ఉండటం, ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలు, సమాజంలో నైతిక విలువలు తగ్గడం తదితర కారణాలవల్ల బాలికలపై లైంగిక హింస పెరుగుతోందని పేర్కొన్నారు. 2019లో పోక్సో చట్టానికి చేసిన సవరణ ద్వారా బాలికలపై అత్యాచారం జరిపితే కనీసం పదేళ్ల జైలు శిక్ష ఉందని, నేరం యొక్క తీవ్రతను బట్టి మరణశిక్ష వరకు ఈ చట్టంలో అవకాశం ఉందని తెలిపారు. స్కూలు ప్రిన్సిపల్ సిస్టర్ బెల్సీ మాట్లాడుతూ, బాలలే దేశ సంపద అని, వారిని రక్షించుకోవడం మన బాధ్యత అని పేర్కొన్నారు. సమావేశంలో పలువురు సిస్టర్స్, ఉపాధ్యాయులు బాలబాలికలు పాల్గొన్నారు. అనంతరం భాగ్యలక్ష్మిని ఉపాధ్యాయులు అభినందించారు.

1999 నాటి స్కీమ్ ఇళ్లను పూర్తిచేయాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 25వ వార్డు పరిధి బిటిఆర్ నగర్ రైల్వే వీధిలో 1999లో మంజూరైన స్కీమ్ ఇళ్లను పూర్తిచేయాలని 25వ వార్డు కార్పొరేటర్ సారిపల్లి గోవిందరాజులు కోరారు. ఆ ఇళ్లు ఇప్పటికీ పూర్తికాకపోవడంతో 10 మంది లబ్ధిదారులు రోడ్డు పక్కనే రేకుల షెడ్డుల్లో నివసిస్తున్నారని హౌసింగ్ అధికారుల దృష్టికి కార్పొరేటర్ తీసుకెళ్లారు. హౌసింగ్ ఇఇ ఆర్.ప్రసంగరాజు, ఎఇ ప్రభ వార్డులో పర్యటించి ఆ ఇళ్లను పరిశీలించారు. వీలైనంత త్వరగా ఈ నిర్మాణాలు చేపట్టి లబ్ధిదారులకు అందేలా చూడాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రచయితలకు సత్కారం

ప్రజాశక్తి-సీతమ్మధార : విశాఖ పౌర గ్రంథాలయంలో కదరావలి ప్రథమ వార్షికోత్సవం నిర్వహించారు. కదరావలి సంస్థ అధ్యక్షులు డిఎస్‌వి.రామశర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు రచయితలు పాల్గొని తెలుగు సాహిత్య సేవలందిస్తున్న కవులను, రచయితలను సత్కరించారు. అనంతరం గుండాల జోగారావు అధ్యక్షతన జరిగిన సభలో తెలుగు రచనలకు సంబంధించి వివిధ విషయాలపై చర్చలు నిర్వహించారు. కొత్తగా రచనలు చేసే వారికి ప్రత్యేకంగా సలహాలు, మెళకువలను సూచించారు. తెలుగు కథా రచయితలలో ఒక కొత్త ఉత్సాహం అందించిందని, సమాజాన్ని మేలు కలుపుతూ మెరుగైన కథలో రాయడానికి తోడ్పడుతుందని, ఇలాంటి సమావేశాలు తరచూ నిర్వహించాలని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎఎస్.జగన్నాథ్‌శర్మ, చంద్రశేఖర్ ఆజాద్, శరత్చంద్ర, డాక్టర్ కోచర్ల, కోట జగదీష్, సిహెచ్ సుశీలమ్మ, జి.మల్లేశ్వర్, పలువురు కవులు, రచయితలు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - ఆరిలోవ : డాక్టర్ వైఎస్.రాజశేఖర్రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని రామకృష్ణాపురంలో శంకర్ ఫౌండేషన్ సౌజన్యంతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గ్రామాభ్యుదయ సంఘం ఆధ్వర్యాన శనివారం ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. రామకృష్ణాపురం, శ్రీకృష్ణాపురం, ఎస్ఎస్ఎన్ నగర్, పైనాపిల్ కాలనీల ప్రజలు కంటి పరీక్షలు చేయించుకున్నారు. సుమారు 125 మందికి కంటి పరీక్షలు చేశారు. వీరిలో 20 మందికి కంటి శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు వైసిపి ఇన్‌ఛార్జి కెల్ల సత్యనారాయణ, కె.శిరీషా, గ్రామ అధ్యక్షులు వంకర బాబూరావు, సచివాలయ కన్వీనర్ కాకర గోవిందు, శంకర్ ఫౌండేషన్ ఆప్తమాలిక్ అధికారి గంగాధర్, కో-ఆర్డినేటర్ వై.పైడిరాజు, మేనేజర్ ఎం.అరుణ్‌కుమార్, నర్సింగ్ సిబ్బంది కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

బెదిరింపులకు భయపడేది లేదు

ఐదో రోజు దీక్షలో గంగవరం పోర్టు కార్మికులు

దీక్షనుద్దేశించి మాట్లాడుతున్న కె.అప్పలరాజు

ప్రజాశక్తి -గాజువాక : 'పోర్టు వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొంటూ, మూకుమ్మడిగా విధులు బహిష్కరించిన మీపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం' అని రిజిష్టర్ పోస్టు ద్వారా నోటీసులు పంపిస్తున్న యాజమాన్యంపై కార్మికులు ఆగ్రహం వ్యక్తంచేశారు. యాజమాన్యం బెదిరింపులకు భయపడేది లేదని స్పష్టంచేశారు. కనీస వేతనం రూ.36 వేలు చేయాలని, బేసిక్ రూ.22 వేలుగా ప్రకటించాలని డిమాండ్‌చేస్తూ అదాని గంగవరం పోర్టు కార్మికులు చేపట్టిన దీక్షలు శనివారం నాటికి ఐదో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలనుద్దేశించి స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి అప్పలరాజు మాట్లాడుతూ, సంప్రదింపుల ద్వారా కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా యాజమాన్యం ఈ రకంగా కార్మికులను భయభ్రాంతులకు గురి చేయటం సమంజసం కాదన్నారు. 200 మందికి పైగా యాజమాన్యం నోటీసులు పంపించిందని, వాటిని కార్మికులు తిరస్కరించి వెనక్కి పంపించేశారని తెలిపారు. కార్మికులకు వ్యక్తిగతంగా ఇస్తున్న నోటీసులను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.

హెచ్ఎంఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి.గణపతి రెడ్డి, అధ్యక్షులు డి.అప్పారావు, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కె.ఎల్లయ్య శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. గంగవరం అదాని పోర్టు నిర్వాసిత కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, పోర్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసిత కార్మికులకు అత్యంత తక్కువ వేతనాలు ఇస్తూ వారి శ్రమను దోచుకోవడం తగదని పేర్కొన్నారు. అదాని గంగవరం పోర్టులో కార్మిక చట్టాలు అమలు కావడం లేదని, ఎవరైనా హక్కుల కోసం మాట్లాడితే ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారని తెలిపారు. కనీసం రూ.36 వేలు జీతం, బేసిక్ రూ.22 వేలుగా ప్రకటించాలని, అక్రమంగా ఉద్యోగాల నుంచి తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సఫలం కాని చర్చలు

యాజమాన్యం పిలుపుమేరకు యూనియన్ ప్రధాన కార్యదర్శి నొల్లి తాతారావుతో పాటు మరో 29 మంది కార్మికులు యాజమాన్యంతో సంప్రదింపులు జరిపారు. ఈ సంప్రదింపుల్లో బేసిక్ రూ.22 వేలుగా ప్రకటించి కనీస జీతం రూ.36 వేలు ఇవ్వాలని, అక్రమంగా విధుల నుంచి తొలగించిన వారిని ఉద్యోగాల్లోకి తీసుకోవాలని, మెడికల్ పాలసీ ప్రకటించాలని, ప్రమాదంలో మరణించిన కార్మికులకు నష్టపరిహారం ఇవ్వాలని, బోనస్ తదితర డిమాండ్లను యాజమాన్యం ముందు కార్మిక నాయకులు ఉంచారు. యాజమాన్యం దేనికీ ఒక స్పష్టత ఇవ్వలేదు. కలెక్టర్‌తో జరిగిన సంప్రదింపుల్లో ఆయన చేసిన సూచనలను కూడా పరిగణలోకి తీసుకునేలా మాట్లాడలేదు. జీతం 2024లో పెంచుతామని చెప్పారు తప్ప ఎంత అనేది స్పష్టత ఇవ్వలేదు. ఐడి కార్డులలో అదాని పేరు చేరుస్తామని చెప్పారు కానీ మెడికల్ పాలసీ, ఇతర సమస్యలపై స్పష్టత లేదు.

ఉద్యమాన్ని శాంతియుతంగా కొనసాగించండి : ఎమ్మెల్యే

ఈ విషయంపై కార్మికులు స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిని కలిశారు. ఉద్యమాన్ని శాంతియుతంగా కొనసాగించాలని ఆయన కార్మికులకు సూచించారు.

అనంతరం యూనియన్ ప్రధాన కార్యదర్శి నొల్లి తాతారావు మాట్లాడుతూ, యాజమాన్యంతో జరిగిన చర్చలు కార్మికులను మరింత నిరాశకు గురిచేశాయని, ఈ ఉద్యమాన్ని అంచలంచలుగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గంటిపల్లి అమ్మోరు, వాసుపిల్లి ఎల్లయ్య, మాద అప్పారావు, కదిరి సత్యానందం, పేర్ల నూకరాజు, గంటిపిల్లి లక్ష్మయ్య, కదిరి భూలోకరావు, కొవిరి అమ్మోరు, నొల్లి స్వామి పాల్గొన్నారు.

మద్దతుగా 10 నుంచి నిరసనలు

- సిఐటియు విశాఖ జిల్లా కమిటీ తీర్మానం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఆరు నెలలుగా సాగుతున్న గంగవరం పోర్టు కార్మికుల పోరాటానికి మద్దతుగా ఈ నెల 10 నుంచి 13 వరకూ నిరసనలు చేపడుతున్నట్టు సిఐటియు విశాఖ జిల్లా కమిటీ వెల్లడించింది. తొలిరోజు గాంధీ విగ్రహం వద్ద సంఘీభావ కార్యక్రమం జరుగుతుందని, 11 నుంచి 13 వరకు కార్మికుల పని ప్రదేశాల్లో అదానీ గంగవరం పోర్టు యాజమాన్య నిర్లక్ష్యంపై అందరూ నిరసనలు తెలిపి పోరాటం చేస్తున్న కార్మికులకు సంఘీభావం తెలియజేయాలని పిలుపునిచ్చింది. ఈ మేరకు శనివారం జగదాంబ దరి నండూరి ప్రసాదరావు భవనంలో జరిగిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ తీర్మానాన్ని సిఐటియు జిల్లా కార్యదర్శి బి.జగన్ ప్రవేశపెట్టారు. గంగవరం పోర్టులో పేరుకే పర్మినెంటు ఉద్యోగాలు తప్ప జీతభత్యాలు చాలా దారుణంగా ఉన్నాయన్నారు. దీంతో కార్మికుల కుటుంబాలు బతకలేకున్నాయని తెలిపారు. సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, కోశాధికారి ఎస్.జ్యోతీశ్వరరావు, కార్యదర్శులు పి.మణి, యు.రామస్వామి, పి.అనసూయ, మేరీ, కమిటీ సభ్యులు పాల్గొని ఈ తీర్మానాన్ని ఆమోదించారు.

877వ రోజుకు స్టీల్‌ప్లాంట్ దీక్షలు

దీక్షనుద్దేశించి మాట్లాడుతున్న జె.రామకృష్ణ

ప్రజాశక్తి-ఉక్కునగరం : పోరాటాలతోనే విశాఖ ఉక్కు పరిరక్షణ సాధ్యం అని పోరాట కమిటీ ప్రతినిధి జె.రామకృష్ణ అన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 877వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో ఆర్ఎంహెచ్‌పి, ఎసివిఎస్, హెచ్ఆర్ విభాగ కార్మికులు కూర్చున్నారు. దీక్షలనుద్దేశించి జె.రామకృష్ణ మాట్లాడుతూ, విశాఖ ఉక్కు పరిరక్షణకు రాష్ట్రవ్యాప్తంగా చేయతలపెట్టిన ఐక్య ఉద్యమాలతోనే కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎదుర్కోవచ్చని తెలిపారు. గత తొమ్మిదేళ్ల కాలంలో ప్రభుత్వ రంగ పరిశ్రమలను నిర్వీర్యం చేస్తూ, వాటిని కార్పొరేట్ పెద్దలకు కట్టపెట్టేందుకే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. విశాఖ ఉక్కును నిర్వీర్యం చేసేందుకే సొంత ఇనుప గనులు కేటాయించకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలలో మాత్రమే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు అమలవుతాయన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణకు మద్దతిచ్చే పార్టీలను 2024లో గెలిపించుకుంటే ప్రభుత్వ రంగ పరిశ్రమలను, కార్మిక హక్కులను రక్షించుకోవడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ దీక్షలో పోరాట కమిటీ ప్రతినిధులు జి.జయ, బిఎన్.రాజు, డిఎస్‌విఎస్.శ్రీనివాసరావు, వైవి.రమణ, కార్మికులు పాల్గొన్నారు.

పోర్టు పెన్షనర్లకు 3 శాతం డిఎ

ప్రజాశక్తి -మాధవధార : పోర్టు పెన్షనర్లకు 3 శాతం డిఎ పెరిగినట్లు హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చౌదరి అప్పారావు తెలిపారు. శనివారం అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోర్టు ఆదేశాల ప్రకారం పెన్షనర్లకు రావాల్సిన డ్రాప్ ఇన్ పెన్షన్‌పై మినిస్ట్రీ ఆఫ్ షిప్పింగ్ ఉత్తర్వులు అందిన వెంటనే ఎరియర్స్ చెల్లించాలని కోరారు. పెన్షనర్లకు మెరుగైన వైద్యం, వైద్య పరీక్షలు అందించాలని చీఫ్ మెడికల్ ఆఫీసర్‌తో చర్చలు జరిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి.ప్రకాశరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

'బిఎన్ఆర్'కు కుర్చీ బహూకరణ

ప్రజాశక్తి -మాధవధార : కంచరపాలెంలోని బిఎన్ఆర్ భవనంలో నిర్వహిస్తున్న ఉచిత హోమియో క్లినిక్‌కు కుర్చీని మీనాక్షి కూచిపూడి డ్యాన్స్ అసోసియేషన్ ప్రతినిధి ఉషారాణి బహూకరించారు. ఆమెకు బిఎన్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రికార్డు స్థాయిలో అప్పన్న ఆదాయం

ప్రజాశక్తి-సింహాచలం: రెండవ శనివారం సెలవు దినం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో వివిధ మార్గాల టికెట్ల ద్వారా అప్పన్నకు శనివారం ఒక్కరోజే రికార్డు స్థాయిలో సుమారు రూ.54 లక్షలు ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. గతంలో ఎన్నడూ సామాన్య రోజుల్లో ఒక్కరోజు ఆదాయం రూ.54 లక్షలు వచ్చిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. దర్శనాల ద్వారానే రూ.33 లక్షల ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

జిపిఎస్‌ను అంగీకరించేది లేదు

యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నబ్బాయి

ప్రజాశక్తి-అనకాపల్లి

సిపిఎస్ స్థానంలో జిపిఎస్ ప్రవేశపెట్టాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, జిపిఎస్‌ను అంగీకరించేది లేదని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చిన్నబ్బాయి స్పష్టం చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో శనివారం జరిగిన యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిపిఎస్‌లో కొత్తదనం ఏమీలేదన్నారు. సిపిఎస్ పథకంలోనే కొన్ని మార్పులు చేసి జిపిఎస్‌గా నామకరణం చేశారని తెలిపారు. ఈ పథకంలో భాగంగా ఉద్యోగి తన వేతనంలో 10 శాతం ప్రభుత్వానికి చెల్లించాలని, 33 శాతం పెన్షన్ ఇస్తామని ప్రభుత్వం చెబుతుందని పేర్కొన్నారు. ఒపిఎస్ విధానంలో ఉద్యోగికి చివరి వేతనంలో సగ భాగం పెన్షన్‌గా ఇస్తారని, ఉద్యోగి ఎలాంటి చందా చెల్లించనవసరం లేదని, అందువల్ల ఓపిఎస్ మాత్రమే అమలు చేయాలని కోరారు. గత ఎన్నికల్లో ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్మోహన్‌రెడ్డి పలు సందర్భాల్లో సిపిఎస్‌ను రద్దు చేస్తానని హామీ ఇచ్చారని, ఇప్పుడు అధికారంలో ఉన్నప్పటికీ దానిని రద్దు చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇప్పటికే సిపిఎస్‌ను రద్దు చేసి, ఓపిఎస్‌ను పునరుద్ధరించే దిశగా అడుగులు వేస్తున్నారని, అదే బాటలో జగన్మోహన్‌రెడ్డి కూడా వెంటనే సిపిఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీలకు పెన్షన్ పథకం వర్తిస్తున్నప్పుడు, ఉద్యోగులకు లేకపోవడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వత్సవాయి శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షులు కట్టా శ్రీనివాసరావు, మహిళా ఉపాధ్యక్షులు జి.గాయత్రి, కోశాధికారి జోగా రాజేష్, జిల్లా కార్యదర్శులు పోలిమేర చంద్రరావు, శేషుబాబు, రమేష్‌రావు, రాష్ట్ర కౌన్సిలర్లు ఎల్లయ్యబాబు, గంజి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు వెంకట్రావు, ఆడిట్ మెంబర్ గేదెల శాంతిదేవి, అన్ని మండలాల నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నబ్బాయి

మూడు చక్రాల సైకిల్‌పై తిరుగుతూ ప్రచారం చేస్తున్న నూక అప్పారావు

నేడు ప్రజారోగ్య వేదిక వైద్య శిబిరం

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రజారోగ్య వేదిక ఆధ్వర్యాన అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న కార్మిక కర్షక నిలయం, సిఐటియు కార్యాలయంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వేదిక నిర్వాహక సభ్యుడు బుడిగి నూక అప్పారావు తెలిపారు. ఈ వైద్య శిబిరం శనివారం ఆయన మైకు, కరపత్రాలు పంపిణీ ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్య వేదిక 2016 నుండి ప్రతి రెండు నెలలకు ఒకసారి ఈ మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 9న ఆదివారం ఉదయం 9 గంటల నుండి జరుగు వైద్య శిబిరంలో ఫిట్స్, పక్షవాతం, బిపి, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడే వారికి అనకాపల్లి ప్రముఖ వైద్యులు పరీక్షించి అవసరమైన మందులన్నీ రెండు నెలలకు సరిపడా కేవలం రూ.200కే ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ శిబిరానికి వచ్చే రోగులు ముందు రోజు షుగర్ పరీక్షలు చేయించుకొని రిపోర్ట్సుతో హాజరు కావాలని సూచించారు. ఈ మెడికల్ క్యాంపు కొల్లూరి శ్రీరామ్మూర్తి, రిటైర్డ్ ఎల్ఐసి ఉద్యోగి మల్ల చంద్రశేఖర్, మున్సిపల్ ఉద్యోగి ఎస్ రాజు, బెల్లం మార్కెట్ సొసైటీ సభ్యులు కొణతాల త్రినాథ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆంగ్ల భాషపై గెస్ట్ లెక్చర్

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక ఎఎంఎఎల్ కళాశాల ఇంగ్లీష్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో శనివారం గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. యు ట్యూబర్ వి.వెంకటరావు ముఖ్య అతిథిగా విచ్చేసి సాంకేతిక మధ్యమాల ద్వారా ఆంగ్ల భాషను ఏవిధంగా నేర్చుకోవచ్చో తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గెల్లా జయబాబు మాట్లాడుతూ నేటి రోజుల్లో ఇంగ్లీష్ ప్రాధాన్యత చాలా పెరిగిందని, ప్రతి ఒక్కరూ ఇంగ్లీష్ భాష పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ దాడి శ్రీనివాసరావు, ఐక్యూ ఏసి కో-ఆర్డినేటర్ నిరంజన్ కుమార్, ఆంగ్ల విభాగాధిపతి రవీంద్ర, అధ్యాపకులు సాగర్, డాక్టర్ మహేశ్వరరావు, డాక్టర్ సుధాకర్, సూపరింటెండెంట్ అనురాధ, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్మాణం పూర్తి చేసుకున్న కాజ్‌వే ఇదే...

వడ్డాది కాజ్‌వే నిర్మాణం పూర్తి

ప్రజాశక్తి - వడ్డాది

బుచ్చెయ్యపేట మండలం వడ్డాది వద్ద పెద్దేరు నదిపై కాజ్‌వే నిర్మాణం పూర్తయింది. అప్రోచ్ రోడ్డు, కాజ్‌వే ఇరువైపులా స్తంభాల నిర్మాణ పనులన్నీ పూర్తిచేశారు. ఏడాది క్రితం పెద్దేరు పాత వంతెన శిథిలమై వంతెన మధ్యలో స్లాబు కుంగిపోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాత్కాలికంగా మరమ్మతులు చేయించి రాకపోకలు పునరుద్ధరించారు. కొత్త వంతెన నిర్మాణానికి రూ.25కోట్లతో ఎమ్మెల్యే ధర్మశ్రీ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. త్వరలోనే ఈ నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే చెబుతున్నారు. ఈలోగా రాకపోకలకు ఇబ్బంది లేకుండా కోటి రూపాయల వ్యయంతో కాజ్‌వేను నిర్మించారు. పాత వంతెన పక్కన ఎగువ భాగంలో సిమెంటు గొట్టాలు ఏర్పాటు చేసి వాటిపై కాంక్రీటుతో రోడ్డు వేశారు. పనులన్నీ పూర్తికావడంతో కాజ్‌వే మీదుగా రాకపోకలను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కాజ్‌వే తక్కువ ఎత్తులో నిర్మించడం వలన వర్షాకాలంలో నీటి ప్రవాహం పెరిగితే ముంపుకు గురయ్యే ప్రమాదం ఉంది. ఆ సమయంలో రాకపోకలు నిలిచిపోతాయి.

అంగన్వాడీల 36 గంటల ధర్నాను జయప్రదం చేయండి

సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శంకరరావు, కోటేశ్వరరావు

ప్రజాశక్తి- అనకాపల్లి

అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోరుతూ ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఈ నెల 10, 11 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ ఆఫీసుల వద్ద నిర్వహించే ధర్నాలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.శంకరరావు, జి.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అమ్మఒడి, ఇతర ప్రభుత్వ పథకాలకు అంగన్వాడీలను అర్హులుగా ప్రకటించాలని, పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కనీస వేతనాలు రూ.18వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, అంగన్వాడీ సెంటర్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, అంగన్వాడీ వర్కర్లతో సమానంగా మినీ కేంద్రాల వర్కర్లకు వేతనాలు ఇవ్వాలని కోరారు. పై సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయాలని ఈ ధర్నాలు జరుగుతున్నాయని, ఇందులో అంగన్వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, కోశాధికారి వివి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కోటేశ్వరరావు, చిత్రంలో శంకరరావు, గనిశెట్టి

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి

అచ్యుతాపురం : అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి కె సోమనాయుడు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో శనివారం ఆయన అంగన్వాడీ వర్కర్ల సమస్యలపై మాట్లాడారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కనీస వేతనాలు రూ.18 వేలు ఇవ్వాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలపై సోమ, మంగళవారాల్లో కలెక్టరేట్ల వద్ద తలపెట్టిన ఆందోళన కార్యక్రమంలో అంగన్వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పాఠశాలల పనితీరు మెరుగుకు కృషి

ప్రజాశక్తి-కె.కోటపాడు

మండలంలోని పాఠశాలల పనితీరును మెరుగుపరిచి విద్యా ప్రమాణాలకు కృషి చేస్తానని నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల విద్యాశాఖ అధికారి-1 కూనిరెడ్డి సత్యనారాయణ తెలిపారు. శనివారం ఆయనను పలువురు ఉపాధ్యాయ సంఘం నాయకులు కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండలంలో ఇద్దరు విద్యాశాఖ అధికారులను ప్రభుత్వం నియమించిందని తెలిపారు. ప్రభుత్వ విధానాల ప్రకారం ఇద్దరం అంగీకారంతో పనిచేస్తామని, ఉపాధ్యాయ సంఘం నాయకులు తమకు సహకారం అందించాలని కోరారు. అభినందనలు తెలియజేసిన వారిలో మండల విద్యాశాఖ అధికారి-2 డివిడి ప్రసాద్, ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు సూరెడ్డి శ్రీను, పిఆర్‌టియు అధ్యక్షుడు పోతల నాయుడు, యుటిఎఫ్ అధ్యక్షుడు రాజా పంతులు సురేష్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

ఎంఇఒను కలిసిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు

సమిష్టి కృషితోనే వ్యవసాయాభివృద్ధి సాధ్యం

ఆర్ఎఆర్ఎస్ పరిశోధన సహ సంచాలకులు డాక్టర్ పివికె.జగన్నాధరావు

ప్రజాశక్తి-అనకాపల్లి

అన్ని శాఖల సమన్వయం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమిష్టి కృషితోనే వ్యవసాయాభివృద్ధి సాధ్యమని ఆచార్య ఎన్జీరంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పరిశోధన సహ సంచాలకులు డాక్టర్ పివికె.జగన్నాధరావు అన్నారు. వ్యవసాయ పరిశోధన స్థానంలో శనివారం జరిగిన రైతు దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా కూలీల కొరతను అధిగమించడం ద్వారా ఉత్పత్తి ఖర్చు తగ్గుతుందని చెప్పారు. అధిక ఖర్చుతో కూడిన వ్యవసాయ యంత్రాలను రైతాంగం సమిష్టిగా మాత్రమే సొంతం చేసుకోగలరని తెలిపారు. వ్యవసాయ మార్కెటింగ్, రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘాల పాత్ర కీలకం కానుందన్నారు. ప్రభుత్వాలు, బ్యాంకులు అందిస్తున్న ఆర్థిక సహకారాన్ని అందుకొని వ్యవసాయ మార్కెటింగ్‌లో రైతులు బలోపేతం కావాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్ఎఆర్ఎస్ శాస్త్రవేత్తలు వివిధ పంటల యాజమాన్యాలపై వివరించారు. ముందుగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అభ్యుదయ రైతులకు వరి, చోడి, జీవన ఎరువులను అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ముకుందరావు, కెవి రమణమూర్తి, ఆదిలక్ష్మి, విశాలాక్షి, రామలక్ష్మి, కుసుమ, చంద్రశేఖర్, శిరీష, రాజేంద్రప్రసాద్, డాక్టర్ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

రైతులకు విత్తనాలు, జీవన ఎరువులు అందిస్తున్న దృశ్యం

టిడ్కో గృహాల వద్ద సూపర్ మార్కెట్

- చైర్మన్ ప్రసన్నకుమార్

ప్రజాశక్తి - యలమంచిలి

ఎపి టిడ్కో ఇళ్ల లబ్ధిదారులు అవసరమైన నిత్యావసర సరుకుల కోసం మార్కెట్‌కు వెళ్లకుండా ఇక్కడే సూపర్ మార్కెట్ ఏర్పాటు చేస్తామని టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్ హామీ ఇచ్చారు. శనివారం మున్సిపల్ కమిషనర్ వీరయ్యతో కలిసి ఆయన లబ్ధిదారుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ ఏర్పాటు చేయబోయే మహిళా సూపర్ బజార్‌లో బయట మార్కెట్ రేట్ల కంటే 15 శాతం తక్కువకే దొరుకుతాయని తెలిపారు. సూపర్ బజార్ నిర్వహణ కూడా ఇక్కడి మహిళలే సంఘటితంగా చేపడతారని చెప్పారు. చిన్న చిన్న సమస్యలన్నీ ఈ నెలాఖరు నాటికి తీరుతాయన్నారు. ఇళ్ల పూర్తిస్థాయిలో స్వాధీనం అనంతరం సామూహికంగా బంధు, మిత్రులను ఆహ్వానించి వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కావ్య, శ్రీను పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడ్కో చైర్మన్ ప్రసన్న కుమార్

అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలపై ప్రజాప్రతినిధులు స్పందించాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు నాగేశ్వరరావు

ప్రజాశక్తి- అనకాపల్లి

అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలపై రాష్ట్రంలో ఉన్న ప్రజా ప్రతినిధులు స్పందించి వారికి డిపాజిట్లు తిరిగి ఇప్పించే విధంగా కృషి చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. స్థానిక రోటరీ కళ్యాణ మండపంలో శనివారం అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలపై జరిగిన అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడారు. పిల్లల చదువులు, ఆడపిల్లల పెళ్లిళ్లు, వృద్ధాప్యంలో ఆసరాగా నిలుస్తుందన్న నమ్మకంతో డబ్బులు దాచుకుంటే, అగ్రిగోల్డ్ మోసం చేసి బాధితులను రోడ్డు పడేసిందని తెలిపారు. దీంతో బాధితులు ఆత్మహత్యలకు పాల్పడి వందలాదిమంది చనిపోయారన్నారు. బాధితులు నిరాహార దీక్ష నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి తాము అధికారంలోకి రాగానే ఆరు నెలల్లోగా డిపాజిట్లు తిరిగి చెల్లిస్తామని చెప్పారని, కాని నాలుగేళ్లు దాటినా అరాకొర చెల్లింపులు తప్ప ఇప్పటికీ డిపాజిట్లు పూర్తిగా చెల్లించలేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అగ్రిగోల్డ్ బాధితుల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, ఆగస్టు 30న విజయవాడ ముట్టడికి పూనుకుంటామని హెచ్చరించారు. సిపిఎం నాయకులు జి. కోటేశ్వరరావు, ఆర్.శంకర్రావు మాట్లాడుతూ బాధితుల పోరాటానికి అండగా ఉంటామన్నారు. బాలేపల్లి వెంకటరమణ (సిపిఐ), బొలిశెట్టి శ్రీనివాసరావు (టిడిపి), ఐఆర్ గంగాధర్ (కాంగ్రెస్), కొణతాల హరినాథ్ బాబు (ఆప్), సూదికొండ మాణిక్యాలరావు (బిఎస్పి), రామకృష్ణ (బిజెపి), న్యాయవాది కనిశెటి సురేష్‌బాబు తదితరులు మాట్లాడారు. అగ్రిగోల్డ్ బాధితుల ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఐవి నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ నేత రాజాన దొరబాబు, అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా నాయకులు వి.తిరుపతిరావు, వైఎన్.భద్రం, కర్ణం మాణిక్యాలరావు, మొల్లేటిగోపాల రమణ, జెరుపోతుల దుర్గారావు, శేషు, కోన లక్ష్మణ్, అధిక సంఖ్యలో బాధితులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు, చిత్రంలో అఖిలపక్ష నాయకులు

మొక్కలు నాటుతున్న దృశ్యం

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ అన్నారు. మండలంలోని తుమ్మపాల శారద వేలీ డెవలప్మెంట్ సమితి ఆధ్వర్యంలో శనివారం రైతు దినోత్సవ సందర్భంగా, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని మొక్కలు నాటారు. ఆంధ్రప్రదేశ్ బయో డైవర్సిటీ బోర్డ్ గుంటూరు వారి ప్రోత్సాహంతో తుమ్మపాల గ్రామ సర్పంచ్ తట్టా పెంటయ్య నాయుడు, శారదా వ్యాలీ డెవలప్మెంట్ సమితి పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ కర్రి చైతన్య మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న దిలీప్ కుమార్ మాట్లాడుతూ సుమారు 200 మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వైఎస్ఆర్సిపి నాయకులు, పంచాయతీ వార్డు మెంబర్లు, కన్వీనర్లు, ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఈ-చలానాలు రద్దు చేయాలని ధర్నా

ప్రజాశక్తి-అనకాపల్లి : ఆటోలపై ఉన్న పోలీస్ ఈ-చలానా రద్దు చేసి డ్రైవర్ బతుకుకు రక్షణ కల్పించాలని కోరుతూ శనివారం స్థానిక చిరంజీవి బస్ స్టాప్ వద్ద శ్రీనూకాంబిక ఆటో సంఘం ఆధ్వర్యంలో డ్రైవర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ కోన లక్ష్మణ మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 21 రద్దు చేయాలన్నారు. అలాగే కార్లు, వ్యాన్లు, లారీలపై ట్యాక్స్లు పెంచుతూ విడుదల చేసిన జీవో నెంబర్ 31 రద్దు చేసి రవాణా రంగాన్ని కాపాడాలని కోరారు. సంఘం జిల్లా కో కన్వీనర్ కోరిబిల్లి జగదీష్, మాట్లాడుతూ అనకాపల్లి ఆటోలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలన్నారు. ఈ ధర్నాలో స్టాండ్ అధ్యక్షులు అన్నం రమణ, ఆటో కార్మికులు వి.నాగ సత్యం, భూపతి సూరిబాబు, కొండబాబు, సత్తిబాబు, శ్రీను, టి.రాజు, గోవింద, అప్పలసత్యం పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యలపై వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి : వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ ఛైర్మన్ ముంతాజ్ పఠాన్‌కు అనకాపల్లి విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పాత్రపల్లి వీరు యాదవ్, అనకాపల్లి జిల్లా విజ్ఞుపల్లి చాలెంజర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొర్రప్రోలు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనర్హత సాకుతో రాష్ట్రంలో తొలగించిన 90 వేలకు పైగా వికలాంగుల పింఛన్లను పునరుద్ధరించాలని, అనకాపల్లి జిల్లా కేంద్రంలో వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు కరణం శివ, చవ్వాకుల త్రినాథ్, ముక్కా గణేష్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో అందరికీ లబ్ధి

ప్రజాశక్తి-సబ్బవరం

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకం వల్ల అందరికి లబ్ధిచేకూరుతుందని మండలంలోని మొగలిపురం సచివాలయం కన్వీనర్ యర్ల నాయుడు అన్నారు. జగనన్న సురక్షలో భాగంగా శనివారం ఇంటిఇంటికి వెళ్లి ప్రజలకు కావలసిన ధ్రువపత్రాలు కోసం ఆన్లైన్లో నమోదు చేసి టోకెన్స్ ఇవ్వడం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి జ్యోతి, పంచాయతీ కార్యదర్శి పి సంతోషి, సచివాలయం కన్వీనర్లు ఐడి బాబు, గండి మహాలక్ష్మి ముత్యాలనాయుడు, సచివాలయం సిబ్బంది, గృహసారధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఇంటింటికీ వెళ్లి టోకెన్లు ఇస్తున్న దృశ్యం

అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి - యలమంచిలి

నియోజకవర్గ కేంద్రంలో రూ.82 లక్షలతో నిర్మించిన అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను రైతు దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ఎమ్మెల్యే యువి.రమణమూర్తిరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారుల చేతుల్లో రైతులు ఘోరంగా నష్టపోతున్నారని, విత్తనాలు చల్లి మొలకెత్తకపోతే తల్లడిల్లిపోతున్నారని, కల్తీ ఎరువులు మూలంగా దిగుబడి రావడం లేదని తెలిపారు. వెటర్నరీ మందులు, ఆక్వా ఉత్పత్తుల్లోనూ కల్తీలు జరక్కుండా చూడ్డానికే మండల కేంద్రంలో అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రైతులు తమకు అవసరమైన టెస్టులు ఉచితంగా పొందవచ్చన్నారు. వ్యవసాయశాఖ ఏడి రవి ప్రకాష్ మాట్లాడుతూ ఇక్కడ టెస్టింగ్‌లో కల్తీదని తేలితే ఆమ్మిన వ్యాపారిపై కోర్టులో చర్యలు చేపట్టవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి బోదెపు గోవిందరావు, మాజీ ఎంపిపి బొద్దపు ఎర్రయ్యదొర, ఏఓ మోహనరావు, జెడ్‌పిటిసి సంధ్యారాము, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ, ఆరెపు గుప్తా, వైస్ ఎంపిపి శేషు, పిఎసిఎస్ చైర్మన్ మళ్ల కొండబాబు, దానరి కుమార్, ఏఇఓ దేముడు, రేగుపాలెం సర్పంచ్ మహాలక్ష్మి, సర్పంచ్ కొల్లి త్రినాథ్, నాయకులు యల్లపు శ్రీరాములు, జంపపాలెం ఎంపిటిసి గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

పంచాయతీ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న జగన్ ప్రభుత్వం

ప్రజాశక్తి-అనకాపల్లి

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పంచాయతీ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు విమర్శించారు. శనివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో 640 గ్రామ పంచాయతీలను సంక్షోభంలోకి నెట్టిందన్నారు. పంచాయతీలకు 2021-22లో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.16,72,51,824 మొత్తాన్ని విద్యుత్ బకాయిల కింద వసూలుకు ఉత్తర్వులు ఇచ్చిందని ఆరోపించారు. 2022-23లో 15వ ఆర్థిక సంఘం నిధులు 988 కోట్లు కేంద్రం విడుదల చేయగా వాటిలో రూ.250 కోట్లు కోత విధించి రూ.738 కోట్లను విడుదల చేస్తామని, పంచాయతీల విద్యుత్ బకాయిలకు జమ చేసుకోమని విద్యుత్ శాఖకు ఉత్తర్వులు ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ నిధులు గురించి వైసీపీ సర్పంచులు పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడించడంతో నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు నిధులను కరెంటు ఛార్జీలకు జమ చేసుకోమని చెప్పడం పంచాయతీలను నిర్వీర్యం చేయడమే అవుతుందన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచులు, వార్డు సభ్యులను వైసిపి ప్రభుత్వం బిచ్చగాళ్ళ చేసిందని, పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. సమావేశంలో పంచాయతీ సర్పంచులు దాడి ఎరుకు నాయుడు, కొయ్య శ్రీనివాస్, వియ్యపు నానాజీ, ఇతనిశెట్టి సన్యాసి నాయుడు, దేవకి నాయుడు, బొడ్డేడ రాము నాయుడు, యనమరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పశుగ్రాస వారోత్సవాలు

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: స్థానిక ఏరియా పశు వైద్యశాలలో పశుగ్రాస వారోత్సవాలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ రాంబాబు మాట్లాడుతూ, ఈనెల 14 వరకు పశు గ్రాస వారోత్సవాలు జరుపుతామని, దీనిలో భాగంగానే రైతులకు సబ్సిడీ పై పశుగ్రాస విత్తనాలు జొన్న, మొక్కజొన్న, కాయ జాతికి చెందిన బొబ్బర్లను ప్రభుత్వం సరఫరా చేస్తోందన్నారు. 5 నుండి 6 లీటర్ల పాలిచ్చే పశువులకు దాణా అవసరం లేకుండా కేవలం పచ్చి మేతతోనే పోషించవచ్చన్నారు. పశు గ్రాసాలను అన్ని ప్రాంతాల్లో, అన్ని మాసాల్లో సాగు చేయవచ్చన్నారు. పశు గ్రాసాలను మిశ్రమ పంట గా కూడా సాగు చేసుకోవచ్చని, వరి కోసిన తరువాత భూమిలో ఉండే తేమతో జనుము, పిల్లి పెసర వంటి పశు గ్రాసాలను సాగు చేసుకోవచ్చని పేర్కొన్నారు. జొన్న రకాలను 50శాతం పూత దశలో తప్పక కోయాలన్నారు. లేత దశలో కోస్తే హైడ్రోసైనిక్ యాసిడ్ అనే విష పదార్థం విడుదలై హాని కలిగిస్తోందని మరీ లేతదశలో కోయ వద్దన్నారు. కాయ జాతి పశు గ్రాసాలతో నత్రజని భూమిలో స్థాపన చెంది భూమి సారవంతమవుతుందని, దీంతో పంట దిగుబడి పెరుగుతుందని తెలిపారు. పచ్చి మేత లో విటమిన్ ఎ ఉండటంతో పశువులు ఆరోగ్యంగా ఉండి సకాలంలో ఎదకు వచ్చి పాల దిగుబడి బాగా ఉంటుందన్నారు.

కాలువల్లో పూడికతీత పనులు

ప్రజాశక్తి -రావికమతం: కవగుంట గ్రామంలోని వీధి కాలువల్లో పూడిక తీత పనులను చేపట్టామని సర్పంచ్ దాసరి సూర్య కుమారి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో కోన భూలోక ఇంటి వద్ద నుంచి వ్యాలపు దేముడు ఇంటి వరకు ప్రధాన కాలువ పూర్తిగా చెత్తా చెదారంతో పూర్తిగా పూడికపోయింది, పంచాయతీలో నిధుల లేమి కారణంగా పనులు చేపట్ట లేక పోయామన్నారు. ప్రజల పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సొంత డబ్బులతో పారిశుధ్య పనులను చేపట్టడం జరిగిందన్నారు. పారిశుధ్య పనులకు గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐదవ వార్డు మెంబర్ ప్రగడ నాగేశ్వరరావు, ఆర్.రమణ తదితరులు పాల్గొన్నారు. .

పేదలకు చీరల పంపిణీ

ప్రజాశక్తి - నక్కపల్లి:సారిపల్లివానిపాలెం హైవే జంక్షన్ వద్ద కొబ్బరి తోటలో వైసిపి నాయకులు శీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్ఆర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఘనంగా నివాళులర్పించారు. పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిక్కాల రామారావు, ఎలమంచిలి తాతబాబు, సూరకాసుల గోవింద్, శేషారత్నం, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

మంజునాథ్ బాయ్‌కి సన్మానం

ప్రజాశక్తి-కశింకోట : ప్రముఖ మెడిటేషన్ ఉపాన్యాసకుడు, ఆధ్యాత్మిక సాధకుడు బికె మంజునాథ్ బాయ్ వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి శ్రీనివాస్ నివాసంలో జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా ఆయన్ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వార్థంతో కూడిన, మనస్సాంతి లేని పనులు చేయొద్దని సూచించారు. కార్యక్రమంలో బ్రహ్మ కుమారి విద్యలక్ష్మి, గణేష్, భీమరశెట్టి మునిసిలి నాయుడు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై దృష్టి

ప్రజాశక్తి- అనకాపల్లి : పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని సత్యదేవ్ ఆసుపత్రి అధినేత డాక్టర్ బి.లక్ష్మి నరసింహారావు సూచించారు. అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ సత్యవతి ఆదేశాల మేరకు రానున్న కీటక జ్వరాలను దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజల ఆరోగ్య పరిరక్షణకై అవగాహన కల్పించారు. జీవీఎంసీ శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఎస్-ఎస్.రవి, మలేరియా ఇన్స్పెక్టర్ సీహెచ్.గణేష్ ఆధ్వర్యాన క్లీనింగ్, ఫాగ్గింగ్, శానిటైజింగ్, యాంటీ లార్వల్ స్ప్రే పనులు శనివారం చేపట్టారు. ప్రజలు కూడా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు నాయకులు బోడ్డేడ కిరణ్, మహాలక్ష్మి నాయుడు, మళ్ళ వృధ్వీ, మళ్ళ భోగలింగ స్వామి, పథ్వీ రాజ్ పాల్గొన్నారు.

దోమల నివారణ మందు పిచికారి చేస్తున్న పారిశుధ్య సిబ్బంది

ఘనంగా వైఎస్ఆర్ జయంతి

అనకాపల్లిలో మంత్రికి స్వీటు తినిపిస్తున్న ఎంపీ సత్యవతి

నర్సీపట్నంలో జరిగిన వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే గణేష్

ప్రజాశక్తి- యంత్రాంగం

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. అనకాపల్లి, విశాఖ జిల్లాల్లోని ప్రజాప్రతినిధులు, నాయకులు వైఎస్ఆర్ విగ్రహాలకు ఘనంగా నివాళులు అర్పించారు.

నర్సీపట్నం టౌన్: స్థానిక అబిద్ సెంటర్‌లో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నర్సీపట్నం శాసనసభ్యులు ఉమాశంకర్ గణేష్ పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, కౌన్సిలర్లు స్వామి, జగదీశ్వరి, కనకమహాలక్ష్మి, పార్టీ అధ్యక్షులు యాకాశివ తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్: నిరుపేదలకు కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచితంగా వైద్యం అందుతున్నదంటే వైఎస్ రాజశేఖర్ రెడ్డి చలవే అని సీనియర్ రాజకీయ నాయకుడు చింతకాయల సన్యాసి పాత్రుడు అన్నారు. స్థానిక కాపు వీధిలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి, నాయకులు దాడి బుజ్జి, మామిడి శ్రీను, లాలం చిన అప్పారావు, చింతకాయల వరుణ్ పాల్గొన్నారు.

నక్కపల్లి: స్థానిక వైసిపి కార్యాలయం వద్ద రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే గొల్ల బాబురావు హాజరై ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ రత్నం, జడ్పిటిసి సభ్యురాలు కాసులమ్మ, పార్టీ మండల శాఖ అధ్యక్షులు పాపారావు, నాయకులు పాల్గొన్నారు.

రావికమతం: మండల కేంద్రంలో మండల కన్వీనర్ కంచిపాటి జగన్నాధరావు ఆధ్వర్యంలో నేతలు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మి నాయుడు, రామనాయుడు, కంచిపాటి త్రిమూర్తులు పాల్గొన్నారు.

గొలుగొండ: చీడిగుమ్మల గ్రామంలో జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సినీనటులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళలు, సాంస్కృతిక హెడ్ చైర్మన్ జోగినాయుడు,ఉప సర్పంచ్ కసిరెడ్డి సత్తిబాబు, ఏపిసి అధ్యక్షులు కొల్లు సత్యనారాయణ, కోపరేటివ్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు, గొలుగొండ మండల వైసిపి ప్రధాన కార్యదర్శి పత్తి రమణ, చీడిగుమ్మల కోపరేటివ్ అధ్యక్షుడు గోపాలకృష్ణ, చీడిగుమ్మల వైసిపి గ్రామ అధ్యక్షులు శ్రీను, ఎంపిటిసిలు సత్తిబాబు, లెక్కలనాయుడు పాల్గొన్నారు.

మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ ఆధ్వర్యంలో జోగంపేట, గొలుగొండ కేంద్రంలో వైయస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. సర్పంచ్‌లు కొసిపల్లి అప్పారావు, జువ్వల లక్ష్మి, దేముడు, మాజీ సర్పంచ్ వరహాలబాబు, మండల యూత్ అధ్యక్షులు మాకిరెడ్డి రామకృష్ణనాయుడు, సేవాదల్ అధ్యక్షులు రమేష్ పాల్గొన్నారు.

కొత్త మల్లంపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ పోలిరెడ్డి రాజుబాబు, ఏఎల్‌పురం పంచాయతీలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్‌నాయుడు, జిల్లా వైసిపి ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత, ఎంపిపి గజ్జలపు మణికుమారి ఆధ్వర్యంలో నివాళ్లు అర్పించారు. ఎంపిటిసిలు చింతల బుల్లిప్రసాద్, మామిడి కృష్ణ పాల్గొన్నారు.

రోలుగుంట: కొవ్వూరు గ్రామంలో ఎంపిపి యర్రంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. వైసిపి నాయకులు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కోటవురట్ల: కోటవురట్లలో వైఎస్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, జడ్పిటిసి సభ్యురాలు ఉమాదేవిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కస్తూర్బా పాఠశాలలో కేకు కట్ చేశారు. వాటర్ బాటిల్ అందజేశారు.మండల వైస్ ఎంపీపీ దత్తుడు రాజు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్ పాల్గొన్నారు.

పాయకరావుపేట: రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు పాయకరావుపేటలో ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఘనంగా నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, జడ్పిటిసి లంక సూర్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు దనిశెట్టి బాబురావు, పట్టణ అధ్యక్షులు దగ్గుపల్లి సాయి బాబా, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు, సర్పంచ్ గార ఉష్ణశ్రీ ప్రసాద్, జగత భవాని శ్రీను, ఇసరపు తాతారావు పాల్గొన్నారు.

అనకాపల్లి: మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి 74 జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రింగ్ రోడ్డులోని వైసిపి ప్రధాన కార్యాలయం, పెరుగు బజారు, పూడిమడక రోడ్‌లోని బైపాస్ జంక్షన్ వద్ద ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి రాష్ట్ర మంత్రి అమర్నాథ్, ఎంపీ బివి.సత్యవతి, జెడ్పి వైస్ చైర్‌పర్సన్ బీసెట్టి సత్యవతి, వైసిపి జిల్లా అధ్యక్షులు బి.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, ఎంపీపీ గొర్లి సూరిబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అన్నదానం చేశారు. స్థానిక పెరుగు బజార్ వద్ద సచివాలయాల జెసిఎస్ కన్వీనర్ కొణతాల మురళీకృష్ణ, యువజన విభాగం అధ్యక్షుడు జాజుల రమేష్ ఆధ్వర్యాన చిన నాలుగు రోడ్ల జంక్షన్‌లో నివాళులర్పించారు.

మునగపాక రూరల్: మునగపాక నందీశ్వర కళా ప్రాంగణం ఆవరణలో వైఎస్ఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే యువి.రమణ మూర్తి రాజు, వైసిపి జిల్లా అధ్యక్షులు బొడ్డేటి ప్రసాద్, డిసిసిబి మాజీ చైర్మన్ యు.సుకుమార వర్మ నివాళు లర్పించారు. మండలంలోని తాటిపల్లి, తోటాడ, శిరసపల్లి సర్పంచ్‌లు ఆడారి కృష్ణవేణి, మద్దాల ధనలక్ష్మి, దొడ్డి మంగవేణి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. వాడ్రాపల్లి సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు పేదలకు బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో జెడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, వైసిపి మండల కన్వీనర్ ఆడారి గణపతి అచ్చం నాయుడు పాల్గొన్నారు.

కశింకోట: కశింకోటలో సర్పంచ్ మంత్రి జయరజని, వైసిపి నాయకులు పెంటకోట శ్రీనివాసరావు, పీటర్ వైజమెన్ వైఎస్ఆర్‌కు నివాళులర్పించారు. తాళ్ళపాలెం జంక్షన్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంపిటిసి లగిశెట్టి భవాని, మాజీ సర్పంచ్ మిస్కా రమణ, వైసిపి నాయకులు లగిశెట్టి గణేష్ పాల్గొన్నారు.

రోలుగుంటలో నివాళి అర్పిస్తున్న ధర్మశ్రీ

బుచ్చయ్యపేట: బుచ్చయ్యపేట, దిబ్బిడి, రాజాం, సీతయ్యపేట, పెదపూడి తదితర గ్రామాల్లో వైయస్ విగ్రహాలకు వైసిపి నాయకులు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమాల్లో పిఏసిఎస్ అధ్యక్షులు సుంకర శ్రీనివాస్, మాజీ సర్పంచి సుంకర గాంధీ, చింతపాక సర్పంచ్ గోలజానా శ్రీను, పెదపూడి సర్పంచ్ గోకివాడ వరకృష్ణ పాల్గొన్నారు.

వడ్డాది: బుచ్చయ్యపేట మండలం వడ్డాది, విజయరామరాజుపేట గ్రామాల్లో వైయస్సార్ విగ్రహాలకు వైసీపీ నేతలు నివాళులర్పించారు. కార్యక్రమాల్లో జెడ్పిటిసి దొండా రాంబాబు, వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి, ఉప సర్పంచ్ దాడి సూరిబాబు, పిఏసిఎస్ అధ్యక్షుడు దొండా సన్యాసిరావు పాల్గొన్నారు.

అచ్యుతాపురం: మండలంలోని ఎస్ఇజెడ్ పునరావాస కాలనీలో వైఎస్ఆర్ విగ్రహానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, టిటిడి చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి, ఎంపీ బివి.సత్యవతి, ఎమ్మెల్యే కన్నబాబురాజు, వైసిపి జిల్లా అధ్యక్షులు బి.ప్రసాదు, డిసిసిబి మాజీ చైర్మన్ యు.సుకుమార వర్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యుడు లాలం రాంబాబు, నర్మాల కుమార్, అచ్చం నాయుడు దేశంశెట్టి శంకర్రావు పాల్గొన్నారు.

సబ్బవరం: స్థానిక మూడు రోడ్లు కూడలిలో వైఎస్ఆర్ విగ్రహానికి జెడ్‌పి వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు, వైసిపి నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కొటాన రాము, బోకం రామునాయుడు, కర్రి బాబు, సబ్బవరపు ముత్యాల నాయుడు పాల్గొన్నారు.

కరాస: 52వ వార్డు మర్రిపాలెం ఉడా లే-అవుట్‌లోని వైసిపి కార్యాలయంలో వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతిని నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహానికి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎ.రెహమాన్, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ: వైఎస్ఆర్ జయంతిని పురస్కరించుకుని ఏయూలో నూతనంగా ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ కాంస్యవిగ్రహాన్ని వైవి.సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎయు వీసి ఆచార్య ప్రసాదరెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎయు ఆచార్యులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న పూర్ణిమ, శ్రీధర్

భీమునిపట్నం: మండలంలోని టి.నగరపాలెంలో వైఎస్ఆర్ విగ్రహానికి పార్టీ నాయకులు పొట్నూరు చంద్ర శేఖర్, పల్లా సన్యాసిరావు, చిట్టివలస జ్యూట్ మిల్లు కాంగ్రెస్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చిల్లపేటలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. దల్లి అప్పలరెడ్డి, ఎం.ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. జివిఎంసి మూడో వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నరసింగరావు ఆధ్వర్యాన స్థానిక పాత బస్టాండ్, చిన్న బజారు, తోట వీధి ప్రాంతాల్లో, రెండో వార్డు ఇన్‌ఛార్జి ఎస్.సరళారాణి ఆధ్వర్యాన వై జంక్షన్ వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో వి.కొండబాబు, ఎం.లక్ష్మణరావు, పి.స్వర్ణలత, పి.ఎర్రయ్యరెడ్డి, సిహెచ్.వంశీరెడ్డి, పి.వెంకటప్పారావు, ఎల్లయ్యరెడ్డి, కొత్తయ్యరెడ్డి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

సీతమ్మధార: సీతమ్మధారలోని పార్టీ కార్యాలయంలో వైఎస్ చిత్రపటానికి కెకె.రాజు పూలమాలవేసి నివాళులర్పించారు. 26వ వార్డు అక్కయ్యపాలెంలో మెయిన్ రోడ్‌లో ఎం.సునీల్ ఆధ్వర్యాన పండ్లు, 42వ వార్డు రైల్వే న్యూ కాలనీ, బజార్ లైన్ శివాలయం వద్ద కార్పొరేటర్ ఆళ్ల లీలావతిశ్రీనివాసరావు ఆధ్వర్యంలో మొక్కలు, 55వ వార్డు ధర్మానగర్‌లో కెవిఎన్ శశికళ ఆధ్వర్యంలో చీరలు, 49వ వార్డు పిఆర్.గార్డెన్స్ వానప్రస్థ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అల్లు శంకరరావు, సారిపిల్లి గోవింద్, సాడి పద్మారెడ్డి, కంటిపాము కామేశ్వరి, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవ: 9వ వార్డు పరిధి జోడుగుళ్లపాలెంలో కార్పొరేటర్ కోరుకొండ స్వాతి దాస్ ఆధ్వర్యంలో తూర్పు సమన్వయకర్త అక్కరమాని విజయ నిర్మల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉమ్మిడి దాస్ పాల్గొన్నారు. 10వ వార్డు పరిధి రవీంద్రనగర్‌లో జగ్గుపిల్ల అప్పలరాజు ఆధ్వర్యాన, 11వ వార్డు పరిధి ఆరిలోవ బాలాజీనగర్‌లో, 12వ వార్డులో కార్పొరేటర్ అక్కరమాని రోహిణి ఆధ్వర్యాన, 13వ వార్డులో కార్పొరేటర్ కెల్ల సునీతసత్యనారాయణ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రావు, షకీనా, సూరిబాబు, మూర్తి, సత్తి మందారెడ్డి, కన్నేటి సుబ్బారెడ్డి, బాలరాజు, పిల్లి వీర్రాజు, శిరీషా, వెంకట రెడ్డి, బేత దుర్గారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం: పద్మనాభం జంక్షన్‌లోని వైసిపి కార్యాలయం వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోరాడ లక్ష్మణరావు, ఎంపిపి రాంబాబు, జెడ్‌పిటిసి గిరిబాబు పాల్గొన్నారు.

ఆనందపురం: ఆనందపురం కూడలిలో వైఎస్ఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో మంచ సత్యనారాయణ, బంక సత్యంనారాయణ, జడ్‌పిటిసి కోరాడ వెంకట్రావు, మద్ది వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

సింహాచలం: సింహాచలం ప్రధాన కూడలి వద్ద వైఎస్ఆర్ చిత్రపటానికి స్థానిక నాయకులు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎర్రవరం బాబు, కర్రి అప్పలస్వామి, లంక సత్తిబాబు, కర్రి సత్తిబాబు, పీతల అప్పలరాజు, బొట్ట శ్రీను తదితరులు పాల్గొన్నారు

పెందుర్తి: 95వ వార్డు పరిధి కృష్ణరాయపురంలో రాజశేఖర్‌రెడ్డి జయంతిని నిర్వహించారు. వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి, మంత్రి గుడివాడ అమర్‌నాథ్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఎమ్మెల్యే వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఎంపిపిలు, నాయకులు పాల్గొన్నారు.

ఉక్కునగరం: అగనంపూడి జంక్షన్‌లో విగ్రహానికి వైవి.సుబ్బారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు బియ్యం, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, నాయకులు దేవన్‌రెడ్డి, వంశీరెడ్డి, పూర్ణానందశర్మ, ఇళ్ళపు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం

విశాఖ కలెక్టరేట్, ఎంవిపి.కాలనీ: వైఎస్.రాజశేఖర్ రెడ్డి తన సేవలతో ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని జివిఎంసి 41వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, వైసిపి సీనియర్ నాయకులు కోడిగుడ్ల శ్రీధర్ అన్నారు. వైసిపి నగర కార్యాలయంలో శనివారం వైఎస్ఆర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 41వ వార్డు వైసిపి కార్యకర్తలతో కలిసి రక్తదానం చేశారు. యువకులను రక్తదానానికి ప్రోత్సహించిన పూర్ణిమ, శ్రీధర్‌లను వైసిపి జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు అభినందించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ వార్డు నాయకులు వేలంగిరావు, కుమార్, చిన్ని, ప్రభాత్, రమేష్, చరణ్, మనోజ్, గోవింద్, శ్రీను, అన్నపూర్ణ, దేవి పాల్గొన్నారు.

మద్దిలపాలెంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన వైఎస్ఆర్ జయంతి వేడుకల్లో వైసిపి రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, ఎమ్మెల్సీలు రవీంద్ర బాబు, వరుదు కళ్యాణి, శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నాగిరెడ్డి, మాజీ మంత్రివర్యులు పసుపులేటి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

జివిఎంసి 8వ వార్డు అధ్యక్షులు గుడ్ల పోలిరెడ్డి ఆధ్వర్యంలో సాగర్‌నగర్ బీచ్ రోడ్డు దగ్గర వైఎస్ఆర్ జయంతి కార్యక్రమం చేపట్టారు. సీనియర్ నాయకులు చెన్నా దాసు, లొడగల రామ్మోహన్, ఉప్పులూరి గోపి పాల్గొన్నారు.

24 కిలోల గంజాయి స్వాధీనం

-పోలీసుల అదుపులో ముగ్గురు యువకులు
-అడిషనల్ ఎస్‌పి అదిరాసింగ్ రాణా

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్:యువత గంజాయితో పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని అడిషనల్ ఎస్పీ అదిరాసింగ్ రాణా హెచ్చరించారు. శనివారం ఆయన స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, గొలుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏటి గైరం పేట వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఏఎస్ఐ పూర్ణచంద్ర రావుకు వచ్చిన ముందస్తు సమాచారం మేరకు గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న ముగ్గురు వ్యక్తులు పట్టు పడ్డారని, వీరిని అదుపులోకి తీసుకొని 24 కేజీలు గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. మోటార్ సైకిల్ పై నలుగురు గంజాయి రవాణా చేస్తూ ముగ్గురు పట్టుపడ్డారని, ఒక వ్యక్తి తప్పించుకొని పారి పోయాడని తెలిపారు. వీరిలో చాపని రవికుమార్, పెన్నాక చైతన్య కుమార్, కురుప శంకరయ్య అనే ముగ్గురు యువకులు పట్టు బడ్డారన్నారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని తెలిపారు. యువత గంజాయి రవాణా చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా యువత అక్రమ సంపాదనకు అలవాటు పడి గంజాయి స్మగ్లింగ్ వైపు మల్లుతున్నారని, దొరికితే భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. ఎటువంటి ఉద్యోగాలకు అర్హులు కారని ఆయన అన్నారు. యువత మత్తుకు బానిస కాకుండా ఉండాలని, తల్లిదండ్రులు వారిపై దృష్టి పెట్టి మంచి మార్గంలో నడుస్తున్నారా లేదా అనేది పరిశీలించాలని తెలిపారు. యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు. ఇంతవరకు డివిజన్లో 45 గంజాయి కేసులు నమోదు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణయ్య, గొలుగొండ సబ్ ఇన్స్పెక్టర్ నారాయణరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎఎస్‌పి

నినాదాలు చేస్తున్న గ్రామస్తులు

రెండో రోజూ కొనసాగిన దీక్ష

ప్రజాశక్తి -కోటవురట్ల:అణుకు గ్రామానికి పాఠశాల, రోడ్లు నిర్మాణం చేపట్టాలని గ్రామానికి వెళ్లే దారిలో గిరిజనులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం రెండవ రోజుకు చేరుకున్నాయి. ఈ నిరాహార దీక్షా శిబిరాన్ని శనివారం జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు అప్పలరాజు, రేపాక మధుబాబు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామస్తులు రోడ్డు, పాఠశాల సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని, అత్యవసర పరిస్థితిలో వైద్య సదుపాయం కూడా అందక అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలిపారు. అధికారులు, నాయకులు గిరిజన గ్రామ ప్రజలకు తగు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు డేవిడ్ రాజు, దళిత సంఘ నాయకులు చిట్ల చలపతి, యాదగిరి దాసు, గిరిజనులు పాల్గొన్నారు.

పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

పందూరులో వైద్యశిబిరం

ప్రజాశక్తి- కోటవురట్ల:ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ లో భాగంగా శనివారం పందూరు గ్రామంలో సచివాలయం వద్ద 104 సిబ్బంది వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 67 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు మౌనిక మాట్లాడుతూ, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. షుగర్ బీపీ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి తరచూ పరీక్షలు చేయించుకుని క్రమం తప్పకుండా మందులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఓ అప్పారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నగదును ఇస్తున్న ఎంపిటిసి

ఎంపిటిసి ఔదార్యం

- ఎటిఎంలో డ్రా చేసిన నగదు అందజేత

ప్రజాశక్తి -కొత్తకోట:రావికమతం మండలం కొత్తకోట శివాలయం వీధిలో ఎటిఎంలో వదిలిన రూ. 5000ల నగదు ను స్థానిక ఎంపిటిసి పూడి దేవ ఖాతాదారునికి శనివారం అందజేశారు. గ్రామానికి చెందిన వెలుగు ఉద్యోగి చెక్కా అప్పారావు ఈ నెల 4న మంగళవారం స్థానిక శివాలయం విధి గంగల తాతబ్బాయి ఇంటి ఆవరణలో ఇండియా వన్ ఏటిఎం లో రూ.5 వేల నగదు డ్రా చేసేందుకు వెళ్ళాడు. నగదు డ్రా చేయగా ఎంతకీ రాక పోవడంతో చాలా సేపు ఎదురు చూసి వెళ్లి పోయాడు. అరగంట సమయం దాటిన తర్వాత అదే ఎటిఎంకు ఎంపిటిసి పూడి దేవ నగదు తీసుకోవడానికి వెళ్లగా అప్పటికే నగదు ఉంది. దీంతో వాట్సప్ గ్రూప్‌లో సమాచారం పెట్టడం తో పాటు తగిన ఆధారం చూపాలని కోరారు. బాధిత అప్పారావు నగదు తనదే అంటూ ఆధారం చూపడంతో శనివారం నగదును అందజేశారు. ఎంపిటిసిని పలువురు అభినందించారు.

మహిళపై దాడి చేసిన బిజెపి నేతపై చర్యలు తీసుకోవాలి : ఐద్వా

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:నాతవరం మండలానికి చెందిన మహిళ పై దాడికి పాల్పడిన బిజెపి నాయకుడు లాలం వెంకటరమణ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఐద్వా డిమాండ్ చేసింది. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి.మాణిక్యం శనివారం విలేకరులతో మాట్లాడుతూ, నర్సీపట్నం కేంద్రంగా బిజెపి నాయకులు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని స్మార్ట్ విలేజ్ సంస్థ పేరుతో లక్షల రూపాయలు వసూలు చేసారని తెలిపారు. ఈ క్రమంలో నాతవరం మండలం డి.ఎర్రవరం గ్రామానికి చెందిన లోకారపు జగదీశ్వరి తన కుమారుడికి ఉద్యోగం ఇస్తామంటే మోసపోయి డబ్బులు కట్టిందని తెలిపారు. నాతవరం మండలానికి చెందిన బిజెపి నాయకులు లాలం వెంకటరమణకు ఇచ్చిన డబ్బుల కోసం జగదీశ్వరి అడగడంతో అసభ్య పదజాలంతో దూషించి, దాడి చేసారని, ఈ మేరకు నర్సీపట్నం రూరల్ పోలీసు స్టేషన్ లో ఆమె పిర్యాదు చేసిందన్నారు. ఈ ఉదంతం పై సమగ్ర విచారణ జరిపి, దాడికి పాల్పిడిన లాలం వెంకటరమణ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

డివిజన్ నాయుకురాలు కె.ప్రసన్న మాట్లాడుతూ, మహిళపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. లేకుంటే నియోజకవర్గంలోని పలు చోట్ల అందోళనలు చేపడతామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న మాణిక్యం

సాగుదారులకు పట్టాలివ్వాలి

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని ఎన్.నర్సాపురం గ్రామంలో పేదల సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, సిపిఎం మండల కార్యదర్శి రాజేష్‌లు డిమాండ్ చేశారు. శనివారం సాగు దారులతో కలిసి భూములను పరిశీలించారు. పేదలు తమ సమస్యని నాయకుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ, గ్రామంలో సర్వే నెంబర్ 41లో 20 మంది పేదలు 25 ఎకరాల ప్రభుత్వ భూమిని గత 35 సంవత్సరాల నుండి జీడి మామిడి తోటలు వేసుకుని వచ్చిన ఫలసాయంతో కుటుంబాలను పోషించించుకుంటున్నారన్నారు. సాగు భూములకు పట్టాలు ఇవ్వాలని సాగుదారులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగినా నేటి వరకు పట్టాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో ప్రభుత్వం నుండి రైతు భరోసా, పిఎం కిసాన్ వంటి సంక్షేమ పథకాలు పొందలేకపోతున్నారని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి పేద రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెంకె వెంకన్న, ఖండిపల్లి చిన సత్యనారాయణ, గట్టెం సత్తిబాబు, గట్టెం లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

తోటలను పరిశీలిస్తున్న అప్పలరాజు

నాణ్యమైన గడ్డితో అధిక పాల దిగుబడి

ప్రజాశక్తి-గొలుగొండ:పశుగ్రాస వారోత్సవాల సందర్భంగా కేడీపేట పశు వైద్యురాలు శిరీష చీడిగుమ్మల ఆర్‌బికే పరిధిలోని పశుగ్రాసాల సాగు భూములను సందర్శించారు. నాణ్యమైన పశు గ్రాసాలతో పశువులకు అన్ని రకాల పోషకాలు ఉంటాయని, ఆరోగ్యంగా ఎదుగుతాయని తద్వారా రైతులు అధిక పాల దిగుబడిని పొందవచ్చునని వివరించారు. పశుగ్రాస విత్తనాలు 75శాతం సబ్సిడీతో రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

సూచనలు ఇస్తున్న పశు వైద్యురాలు

మాట్లాడుతున్న తమశీల్దార్

సర్వేపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి -కోటవురట్ల:ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న సురక్ష, సమగ్ర భూ సర్వేపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ జానకమ్మ సూచించారు. శనివారం రెవెన్యూ సిబ్బంది, గ్రామ సర్వేయర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. సర్వే వేగవంతం చేయాలని సూచించారు. జగనన్న సురక్షలో వచ్చిన ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు, సిబ్బంది, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

పాల్గొన్న భక్తులు

అన్న సమారాధన పునఃప్రారంభం

ప్రజాశక్తి -నక్కపల్లి:ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకన్న ఆలయంలో భక్తుల సహకారంతో శనివారం మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమాన్ని పున్ణ ప్రారంభించారు. కరోనా కారణంగా వెంకన్న ఆలయంలో అన్న సమారాధనను నిలిపి వేసారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఉన్నతాధికారుల సూచనల మేరకు దాతలు సహాయంతో వీలైనంత వరకు అన్న సమారాధనను నిర్వహించాలని సూచించడంతో శనివారం ప్రారంభించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు ఆర్థిక సహకారంతో అన్న సమారాధన నిర్వహించినట్లు దేవస్థానం ఆఫీస్ అసిస్టెంట్ గురవయ్య తెలిపారు.

పరామర్శిస్తున్న అనిత

మాజీ ఎమ్మెల్యే అనిత పరామర్శ

ప్రజాశక్తి -కోటవురట్ల:ఇటీవల మరణించిన కొడవటిపూడి మాజీ సర్పంచ్ ఎలమంచిలి అప్పలకొండ కుటుంబ సభ్యులను శనివారం గ్రామంలో తెలుగు మహిళ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత పరామర్శించారు. కుమారుడు సూర్యప్రకాష్‌ను, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అప్పలకొండ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. కుటుంబీకులను పరామరిశంచిన వారిలో టిడిపి సీనియర్ నాయకులు వేచలపు జనార్ధన్, బికే పల్లి సర్పంచ్ లింగన్న నాయుడు, బోడపాలెం మాజీ సర్పంచ్ సత్యనారాయణ, టిడిపి తెలుగు యువత అధ్యక్షులు తిరుమలరావు, ఎంపీటీసీ సభ్యులు సూర్యారావు, సుంకర బాబ్జి ఉన్నారు.

ఎంఇఒ-2గా సత్యనారాయణ

ప్రజాశక్తి -గొలుగొండ: గొలుగొండ ఎంఇఒ-2 గా జి.సత్యనారాయణ శనివారం మండల విద్యాశాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

అభినందిస్తున్న ఉపాధ్యాయులు